

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి


9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -139 | పేజీలు - 8 | వెల ₹03/- | శుక్రవారం 4 సెప్టెంబర్ 2026

ప్రజల్లోకి వాస్తవాలు తీసుకెళ్ళండి

మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు





నీళ్లపై గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం

స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీగా ముందుకు

23 మున్సిపాలిటీల్లోనూ ఎన్నికలు జరిగేలా చర్యలు

అన్ని ఎన్నికల్లో కూటమి విజయం సాధించాలి

అందుకు ఇంఛార్జ్‌? మంత్రులు బాధ్యత తీసుకోవాలి

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

ఎల్‌నినో పరిస్థితులపై కేంద్రానికి లేఖ రాస్తాం

జీఎస్‌డీపీ తగ్గకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు

పశుగ్రాసానికి ఎలాంటి కొరత లేకుండా చూడాలి

సీడ్ బాల్స్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

అజెండా అంశాలు, తాజా పరిణామాలపై సమీక్ష

సహచర మంత్రులతో సుదీర్ఘంగా చర్చించిన సీఎం

అమరావతి,సెప్టెంబరు 03 (రిపబ్లిక్ న్యూస్):

మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలు ముగిశాక తాజా పరిణామాలపై సీఎం చంద్రబాబు సహచర మంత్రులతో సుదీర్ఘంగా చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఈ సంవత్సరంలోనే పూర్తి చేసి, వచ్చే ఏడాదికి ఎలాంటి ఎన్నికలు మిగలకుండా కోర్టు సమస్యలను పరిష్కరించుకుదామని చంద్రబాబు స్పష్టం చేశారు. 100 మున్సిపాలిటీలతో పాటు కోర్టు పరిధిలో ఉన్న 23 మున్సిపాలిటీల్లోనూ ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ఇంఛార్జ్‌? మంత్రులు బాధ్యత తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. అదేవిధంగా జిల్లాల్లో జఠిలమైన సమస్యల పరిష్కారానికి ఇంఛార్జ్‌? మంత్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరిష్కారం కాని అంశాలను సంబంధిత శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆదేశించారు.**మిగతా 2లో...**

కొండా ఔట్

మంత్రివర్గం నుంచి కొండా సురేఖ ఉద్వాసన



రాజీనామాకు నిరాకరించిన సురేఖ

బర్తరఫ్ నిర్ణయం తీసుకున్న రేవంత్

గవర్నర్ కు సిఎం రేవంత్ రెడ్డి లేఖ

సిఎం నిర్ణయానికి హైకమాండ్ ఓకే..

చిన్నారెడ్డి పైనా కాంగ్రెస్ పార్టీ వేటు

హైదరాబాద్ సెప్టెంబరు 03 (రిపబ్లిక్ న్యూస్):

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఊహించిన పరిణామమే చోటుచేసుకుంది. కొండా సురేఖ రాజీనామాకు నిరాకరించడంతో, ఆమెను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆమెను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసేందుకు**మిగతా 2లో...**

రూ.5కోట్ల అక్రమాస్తులు..

టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథం అరెస్ట్

లోకనాథం, ఆయన బంధువుల ఇళ్లలో ఏసీబీ సోదాలు

బంగారం, వెండి, విలువైన స్థలాలు గుర్తింపు

సోదాలు ముగిసిన వెంటనే అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు



తిరుపతి సెప్టెంబరు 03 (రిపబ్లిక్ న్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) డిప్యూటీ ఈవో లోకనాథంను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అరెస్ట్ చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో ఆయనను అదుపులోకి తీసుకున్న అధికారులు, అనంతరం తదుపరి విచారణ నిమిత్తం ఏసీబీ కార్యాలయానికి తరలించారు.**మిగతా 2లో...**

అక్టోబర్ నెలలోనే

స్థానిక ఎన్నికలు, కొత్త పింఛన్లు

రాష్ట్ర మంత్రులతో సమావేశమైన నారా లోకేశ్

స్థానిక ఎన్నికలను వాయిదా వేసే ప్రసక్తి లేదని వెల్లడి

ఈ ఎన్నికలను వాయిదా వేయించేందుకు వైసీపీ కుట్రలు పన్నుతోందని విమర్శ



అమరావతి,సెప్టెంబరు 03 (రిపబ్లిక్ న్యూస్):

రాష్ట్ర మంత్రులతో విద్యాశాఖ మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి పార్టీల యంత్రాంగాన్ని సంపూర్ణంగా సన్నద్ధం చేయడం, కొత్త పింఛన్ల పంపిణీ ప్రక్రియతో పాటు శాఖాపరమైన పనితీరుపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్టోబర్ నెల నుంచి దశలవారీగా కొత్త పింఛన్లు అందజేయాలని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. అందిన ప్రతి దరఖాస్తును ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, పారదర్శకంగా అర్హులకు లబ్ధి చేకూర్చాలని **మిగతా 2లో...**

వివేకా హత్య కేసులో ఈడీ దూకుడు

: రూ. 40 కోట్ల డీల్‌పై అప్రూవర్ దస్తగిరి విచారణ

వివేకాను హత్య చేసేందుకు రూ. 5 కోట్ల ఒప్పందం చేసుకున్నట్టు దస్తగిరి వాంగ్మూలం



అమరావతి,సెప్టెంబరు 03 (రిపబ్లిక్ న్యూస్):

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీవ్రతరం చేసింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి మధ్య జరిగిన భారీ ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు, కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని విచారిస్తున్నారు. వివేకా హత్య వెనుక ఆర్థిక మూలాలను,**మిగతా 2లో...**

కొండూరు కిడ్నీ బాధితుల జీవితాల్లో

కొత్త ఆశలు నింపిన పవన్

ఎ.కొండూరుకు జేజేఎం-అమరజీవి జలధారలు

ఉద్ధానం తరహా సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు

గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ప్రాజెక్టుకు ప్రాణం పోసిన ఉప ముఖ్యమంత్రి

26 నెలల కాలంలో రూ. 49.94 కోట్ల పనులు పూర్తి

38 ఆవాసాల పరిధిలో 130 కిలోమీటర్ల పైప్‌లైన్

ఇంటింటికీ కుళాయిలతో దాదాపు 75,000 మందికి స్వచ్ఛమైన తాగునీరు



జెలెన్‌స్కీతో జైశంకర్ కీలక భేటీ

యుద్ధం ముగింపుపై ప్రధానంగా చర్చ

భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన జెలెన్‌స్కీ

బ్లాక్ సీ పరిస్థితిపైనా చర్చ

శాంతి ప్రక్రియలో భారత్ పాత్రపై ఉక్రెయిన్ ఆశలు



వార్డుల విభజన కు లైన్ క్లియర్

వార్డుల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు

వార్డుల పునర్విభజనకు సంబంధించి నేడో, రేపో తుది ముసాయిదా విడుదల

మరోమారు అభ్యంతరాల స్వీకరణ-అనంతరం గెజిట్ జారీ చేయనున్న ప్రభుత్వం

ఎన్నిక నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వానిదే తుది నిర్ణయం



ప్రజల్లోకి వాస్తవాలు తీసుకెళ్ళండి

మొదటిపేజీ తరువాయి

నరసాపురంలో ప్రజల ఆధీనంలో ఉన్న ఆరు వేల ఎకరాలకు రెండు నెలల్లో పట్టాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి భూములను గుర్తించి అర్హులకు పట్టాలు మంజూరు చేయాలని ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులపై వివరాలతో ఇవాళే కేంద్రానికి లేఖ రాస్తామని చంద్రబాబు తెలిపారు. గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా ఈసారి వర్షపాతం లోటు నమోదైందని చెప్పారు. అన్నమయ్య జిల్లాలో 76 శాతం, ప్రకాశం జిల్లాలో 70 శాతం లోటు ఉందన్నారు. దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం లోటు 14 శాతం ఉంటే ఏపీలో 52 శాతం ఉందని వివరించారు. ప్రతి నెలా క్షేత్రస్థాయి పరిస్థితులను కేంద్రానికి నివేదించాలని ముఖ్యమంత్రి సూచించారు. తాగునీటికి ఎంతైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. అవసరమైన ప్రాంతాలకు తాగునీటిని రవాణా చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవకాశమున్న చోట నీటి నిల్వలు పెంచాలని, భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అవసరమైతే అదనపు బోర్లకు అనుమతించాలని సూచించారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో జీఎస్‌డీపీ తగ్గకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. పశుగ్రాసానికి ఎలాంటి కొరత లేకుండా చూడాలని, సీడ్ బాల్స్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి మంత్రివర్గ సమావేశంలో ఎల్‌నినో ప్రభావం, క్షేత్రస్థాయి పరిస్థితులపై సమీక్షించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు విపత్తు నిర్వహణ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందే అన్ని అవకాశాలను పరిశీలించాలని చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్రానికి ఎప్పటికప్పుడు నివేదిస్తూ అవసరమైన సహాయం పొందేందుకు చర్యలు తీసుకోవాలని సూచన చేశారు. లాశయాల్లో నీరు ఉన్నప్పటికీ పంటలకు నీరు ఇవ్వడం లేదంటూ వైఎస్సార్సీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టి వాస్తవాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీటి విడుదలపైనా దుష్ప్రచారం జరుగుతోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మంత్రులు, పార్టీ శ్రేణులు నిత్యం ప్రజల్లో ఉంటూ వాస్తవాలను వివరించాలని సూచించారు గ్రౌండ్‌వాటర్ డేటాను అందుబాటులో ఉంచి రైతు సేవా కేంద్రాల ద్వారా అన్నదాతలకు అవసరమైన సమాచారాన్ని అందించాలని చంద్రబాబు ఆదేశించారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించే కార్యక్రమంలో అందరినీ భాగస్వాములను చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో ప్రచారమయ్యే అవాస్తవాల ప్రభావానికి నేటి తరం లోనుకాకుండా వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వం కూడా చురుగ్గా వ్యవహరించాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు నిరంతరం పర్యవేక్షించాలని చంద్రబాబు ఆదేశించారు. రైతు బజార్లలో బియ్యాన్ని తక్కువ ధరకు అందిస్తున్నట్లు నాదెండ్ల మనోహర్ వివరించారు. మిగిలిన నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. సూర్యఘర్ పథకం వినియోగంలో నాలుగో స్థానంలో ఉన్న ఏపీని మొదటి స్థానానికి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. రాష్ట్రంలో కనీసం 20 లక్షల కనెక్షన్లు వినియోగంలోకి వచ్చేలా చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా కోటి కనెక్షన్లకు సబ్సిడీ ఇస్తున్న నేపథ్యంలో మెజార్టీ సబ్సిడీ ఆంధ్రప్రదేశ్?కు దక్కేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు, పోలవరం ఎల్ఎంసీ ప్రారంభించిన సందర్భంగా మంత్రులు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘనంగా గౌరవం తెలిపారు. కేబినెట్ హాల్‌లోకి ఆయన అడుగుపెట్టగానే మంత్రులంతా లేచి నిలబడి చప్పట్లతో అభినందించారు. రెండు ప్రాజెక్టుల ప్రారంభం సందర్భంగా సీఎంకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు స్టాండింగ్ ఓవేషన్‌తో అభినందనలు తెలిపారు. వెలిగొండ ప్రారంభ కార్యక్రమాన్ని జలవనరులు, ఆర్థిక శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాయని చంద్రబాబు ప్రశంసించారు. సింప్లిసిటీని పాటిస్తూ సమర్థంగా పనిచేసిన మంత్రి నిమ్మల రామానాయుడిని ముఖ్యమంత్రి అభినందించారు. వెలిగొండ, పోలవరం ఎల్ఎంసీలకు నీటి విడుదల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మంత్రి, ఇంజనీరింగ్ అధికారులకు సీఎం అభినందనలు తెలియజేశారు. కార్యక్రమాల నిర్వహణలో సమన్వయ లోపంతో ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరగడం సరికాదని చంద్రబాబు స్పష్టం చేశారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల ప్రకటనల్లో సంబంధిత శాఖ మంత్రుల ఫొటోలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. వెలిగొండ, పోలవరం ఎల్ఎంసీ ప్రకటనల్లో మంత్రి నిమ్మల రామానాయుడు ఫొటో లేకపోవడాన్ని సీఎం తప్పుబట్టారు. ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మదనపల్లిలో హార్టికల్చర్ హబ్‌కు ఈ నెల 2 లేదా 3వ వారంలో శంకుస్థాపన చేయనున్నట్లు చంద్రబాబు తెలిపారు. దుగరాజపట్నం వద్ద షిప్ బిల్డింగ్ యూనిట్ ఏర్పాటు కానుందని వెల్లడించారు. రాష్ట్రంలో స్థానిక ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యం కల్పించాలని సూచిస్తూ ఆంధ్ర పాప్‌కార్న్, అరకు కాఫీని ప్రతి గ్రామానికి విస్తృతంగా తీసుకెళ్లాలని సీఎం ఆదేశించారు.

రూ.5కోట్ల అక్రమాస్తులు..

మొదటిపేజీ తరువాయి

నిన్న ఉదయం నుంచే తిరుపతి ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి లోకనాథం నివాసంతో పాటు ఆయన బంధువుల ఇళ్లలోనూ విస్తృత సోదాలు నిర్వహించారు. సుదీర్ఘంగా సాగిన ఈ తనిఖీల్లో దాదాపు రూ. 5 కోట్ల విలువైన అక్రమ ఆస్తులను ఏసీబీ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. తనిఖీల సమయంలో ఆయన నివాసంలో 2 కిలోల బంగారం, 6.5 కిలోల వెండి, రూ. 12.50 లక్షల ద్రవ్య నగదును స్వాధీనం చేసుకున్నారు.

వీటితో పాటు ఆయన భార్య, కుమారుడి పేర్లతో పలుచోట్ల ఇళ్లు, విలువైన స్థలాలు ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. నిన్న ప్రారంభమైన సోదాలు ముగిసిన వెంటనే, ఈరోజు ఆయనను అరెస్ట్ చేశారు. టీటీడీ కీలక అధికారిని ఏసీబీ అరెస్ట్ చేయడం ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో తీవ్ర కలకలం రేపింది.

వివేకా హత్య కేసులో ఈడీ దూకుడు

మొదటిపేజీ తరువాయి

మనీ లాండరింగ్ కోణాన్ని వెలికితీసేందుకు ఈడీ ఈ దర్యాప్తును వేగవంతం చేసింది.

హత్య వెనుక ఎర్ర గంగిరెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలతో పాటు మరికొందరి మధ్య రూ. 40 కోట్ల డీల్ జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై ఈడీ అధికారులు దస్తగిరిని ప్రశ్నిస్తున్నారు. ఇందులో భాగంగా వివేకా హత్యకు ముందు, ఆ తర్వాత అనుమానాస్పదంగా జరిగిన బ్యాంకు లావాదేవీల చిట్టాను బయటకు తీస్తున్నారు. అధికారుల ఆదేశాల మేరకు దస్తగిరి తన బ్యాంకు ఖాతాల స్టేట్‌మెంట్లతో విచారణకు హాజరయ్యారు.గతంలో సీబీఐ విచారణ సందర్భంగా... వివేకాను హత్య చేసేందుకు తనకు రూ. 5 కోట్లు ఇస్తామని ఒప్పందం చేసుకున్నట్లు దస్తగిరి వాంగ్మూలం ఇచ్చారు. నాటి సీబీఐ స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని, ఆ నగదు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరెవరి ఖాతాల్లోకి బదిలీ అయిందనే విషయాలపై ఈడీ ఆరా తీస్తోంది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద చేపడుతున్న ఈ విచారణతో వైఎస్ వివేకా హత్య కేసులో కీలక సూత్రధారుల చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు తెలుస్తోంది.

కొండా షాట్

మొదటిపేజీ తరువాయి

ప్రతిపాదించిన అధికారిక సిఫార్సు లేఖను సీఎంఓ ఇప్పటికే గౌరవ గవర్నర్‌కు పంపించింది. కొంత కాలంగా కొండా సురేఖ వ్యవహారశైలి ప్రభుత్వానికి, పార్టీకి ఇబ్బందికరంగా మారింది. సీఎం రేవంత్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. చివరికి సీఎం కుటుంబసభ్యులను టార్గెట్ చేయడం, కొండా సురేఖ కుమార్తె సీఎంపై వ్యక్తిగత విమర్శలు చేయడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ పదవుల నుంచి తప్పించాలని సిఫారసు చేయడంతో హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో పరిపాలనాపరమైన, నామినేటెడ్ పదవుల్లో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్‌గా ఉన్న డాక్టర్ జి. చిన్నారెడ్డి నియామకాన్ని రద్దు చేస్తూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఆయన స్థానంలో గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్, కేకే కుమార్తె గద్వాల్ విజయలక్ష్మిని ప్రణాళికా సంఘం నూతన వైస్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.మహిళా సంబంధిత రంగాలు, అభివృద్ధి సంస్థలకు కూడా నూతన సారథులను ప్రకటిస్తూ ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద నియామకానికి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ నేత శారదకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా ఆ వర్గానికి పెద్దపీట వేసినట్లయింది. మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సంబంధించి కీలకమైన కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పీఠాన్ని కూడా భర్తీ చేశారు. మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కుడా ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కొండా సురేఖను తప్పించినందున ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయంలో సుధారాణికి ఈ ప్రాధాన్యత ఇచ్చారు. కేబినెట్ నుంచి కొండా సురేఖ తొలగింపు మరియు నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ రాష్ట్ర రాజకీయంలో సంచలనంగా మారింది. ప్రభుత్వ నిర్ణయంపై కొండా సురేఖ వర్గీయుల ప్రతిస్పందన ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారగా, రేవంత్ రెడ్డి మాత్రం తన నిర్ణయాలతో పాలనపై మరియు పార్టీపై తనకున్న పూర్తి పట్టును స్పష్టం చేశారు. రాజీనామా చేయాలని అధిష్టానం సూచించినా వెనక్కి తగ్గని కొండా సురేఖపై నేరుగా బర్తరఫ్ వేటు వేయడం, అదే సమయంలో కీలక నామినేటెడ్ పోస్టులను నింపడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన రాజకీయ, పరిపాలనా ముద్రను బలంగా చాటుకుంది. సురేఖ న్యూదిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి, తనపై తీసుకున్న క్రమశిక్షణా చర్యలను తీవ్రంగా ప్రశ్నించిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై పార్టీ చర్య తీసుకోవాలనుకుంటే, ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే 'షో-కాజ్ నోటీసు' (వివరణ కోరే నోటీసు) జారీ చేయాలని ఆమె వాదించారు. ముఖ్యమంత్రి, ఇతర కాంగ్రెస్ నాయకులపై సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో, సురేఖపై చర్యలు తీసుకుంది. ఈ వ్యవహారం ఇప్పుడు ముఖ్యమంత్రికి, కొండా కుటుంబానికి మధ్య ప్రత్యక్ష ఘర్షణగా మారింది.ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దిల్లీ పర్యటన ముగించుకుని ఈ సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నారు. ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుండి నల్గొండ క్రాస్ రోడ్స్‌కు చేరుకుని, అక్కడ చంచల్‌గూడ-సంతోష్ నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.

అక్టోబర్ నెలలోనే స్థానిక ఎన్నికలు, కొత్త పింఛన్లు

మొదటిపేజీ తరువాయి

మంత్రులకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాయిదా వేసే ప్రసక్తే లేదని, అక్టోబర్ నాటికే సమగ్ర ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని లోకేశ్ తేల్చి చెప్పారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను ప్రభుత్వం చట్టబద్ధంగా త్వరితగతిన పరిష్కరిస్తోందని తెలిపారు. మొదట పురపాలక (మున్సిపల్), ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ, చివరగా పంచాయతీ ఎన్నికలు క్రమపద్ధతిలో జరుగుతాయని వెల్లడించారు. స్థానిక ఎన్నికలను వాయిదా వేయించి, కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నిధులు నిలిచిపోయేలా చేసి రాష్ట్రానికి నష్టం చేకూర్చాలనే లక్ష్యంతో వైసీపీ ఆడుతున్న 'గొడ్డలి రాజకీయాల' కుయుక్తులు ఎంతమాత్రం సాగవని మండిపడ్డారు. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల భారీ విజయమే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు.మరోవైపు విద్య, సంక్షేమ, వైద్య శాఖలను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు పన్నుతున్న కుట్రలు, సోషల్ మీడియా ట్రోలింగ్‌ల పట్ల మంత్రులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని లోకేశ్ హెచ్చరించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించే, మాట వినని అధికారులపై కఠినంగా వ్యవహరిస్తూ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, సెప్టెంబర్ 9తో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు బనాయించి అన్యాయంగా నిర్బంధించి మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా... ఆనాటి కక్షసాధింపు చర్యల నుంచి రాష్ట్రం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేలా ప్రత్యేక కార్యక్రమానికి రూపకల్పన చేయాలని నిర్ణయించారు. ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే నీటి కొరతను ముందస్తు పొదుపు చర్యలతో అధిగమించాలని మంత్రులకు సూచించారు.

కొండూరు కిడ్నీ బాధితుల జీవితాల్లో కొత్త ఆశలు నింపిన పవన్

అమరావతి,సెప్టెంబరు 03 (రిపబ్లిక్ న్యూస్):

మూత్రపిండాల వ్యాధి (క్రానిక్ కిడ్నీ డిసీజ్) బారినపడిన ప్రజలతో మరో ఉద్దానాన్ని తలపించే ప్రాంతం ఎన్టీఆర్ జిల్లా, ఎ.కొండూరు మండలం. ఈ మండల పరిధిలో మొత్తం 21 గ్రామ పంచాయతీలు, 38 ఆవాసాలు ఉండగా, దాదాపు అన్ని గ్రామాలు దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. అందులో గిరిజనులు మాత్రమే నివసించే 15 తండాలున్నాయి. తాగేందుకు గుక్కెడు నీరు దొరక్క, ప్రమాదమని తెలిసినా కలుషిత జలాలతో గొంతు తడుపుకునే పరిస్థితి నెలకొంది. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ సమస్య పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎ.కొండూరుకు రక్షిత తాగునీటి సౌకర్యం కల్పించడం ద్వారా ఆ ప్రాంత ప్రజలను కిడ్నీ వ్యాధి బారి నుంచి కాపాడాలని సంకల్పించారు. అధికారం చేపట్టిన 26 నెలల్లోనే తన పరిధిలోని గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ ద్వారా జల్ జీవన్ మిషన్ అమరజీవి జలధారల నిధులతో ఎ.కొండూరు తాగునీటి ప్రాజెక్టును పూర్తి చేశారు. రూ. 49.94 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు 100 శాతం పనులు పూర్తి చేసుకుని ఆ ప్రాంత ప్రజల నీటి కష్టాలను తీర్చింది. ఎ.కొండూరు తాగునీటి ప్రాజెక్టును కూడా గత ప్రభుత్వం ఆర్భాటం చేసి, కనీసం టెండర్ ప్రక్రియను కూడా



మొదలుపెట్టలేదు. ఒక్క పనీ ప్రారంభించలేదు. జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన ప్రాజెక్టు కావడం, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 2024 మార్చి నాటికి గడువు కూడా ముగియడంతో ఈ ప్రాజెక్టుపై నీలినీడలు కమ్ముకున్నాయి. అయితే ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పనులను ముందుకు తీసుకెళ్లారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను మరో నాలుగేళ్లు పొడిగించగా, రాష్ట్ర ప్రభుత్వం వాటా కూడా తక్షణమే విడుదల చేసి, పనులను యుద్ధప్రాతిపదికన ముందుకు తీసుకువెళ్లింది. కిడ్నీ వ్యాధితో ప్రజలు పడుతున్న అవస్థలను చూసి చలించిన ఉప ముఖ్యమంత్రి, నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి చేయించారు. ఇబ్రహింపట్నం ఎన్టీపీసీ కాలువ నుంచి కృష్ణా జలాలను స్వీకరించి, అక్కడే శుద్ధి చేసి, 130 కిలోమీటర్ల పైప్‌లైన్, 12 ఓవర్‌హెడ్ ట్యాంకుల సహకారంతో దాదాపు 75,000 మందికి ఒక్కొక్కరికి రోజుకు 55 లీటర్ల చొప్పున స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారు. ఎ.కొండూరు తాగునీటి ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన పవన్ కళ్యాణ్ గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, అటవీ, పర్యావరణ, రైల్వే శాఖలతో పాటు నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, పైప్‌లైన్ నిర్మాణానికి అత్యంత త్వరితగతిన అనుమతులు లభించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లారు. గతంలో ఎ.కొండూరు మండల పరిధిలోని ప్రజలకు ట్యాంకర్ల సాయంతో తాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఏటా రూ. 2.5 కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చేది. నేడు పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో జల్ జీవన్ మిషన్ - అమరజీవి జలధారల రూపంలో తాగునీటి సమస్యకు, తద్వారా కిడ్నీ సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం లభించినట్టయింది. త్వరలో ఎ.కొండూరు ప్రాంతంలో పర్యటించి తాగునీటి పథకం పనుల నాణ్యతను ఉప ముఖ్యమంత్రి పరిశీలించనున్నారు. అందుకు సంబంధించి షెడ్యూల్ సిద్ధం చేయాలని ఇప్పటికే కార్యాలయ అధికారులకు నిర్దేశం చేశారు.

వార్డుల విభజన కు లైన్ క్లియర్

జీవీఎంసీ ఎన్నికలకు న్యాయపరమైన అడ్డంకి తొలగిపోయింది. వార్డుల పునర్విభజన ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు గురువారం కొట్టేసింది. ఈ నేపథ్యంలో పునర్విభజన ప్రక్రియను పూర్తిచేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. నేడో రేపు తుది ముసాయిదాను విడుదల చేసే అవకాశం ఉందని చెబుతున్నారు.

జీవీఎంసీ పాలకవర్గం పదవీకాలం ఈ ఏడాది మార్చితో ముగిసింది. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక అధికారి పాలన సాగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పంచాయతీల్లో జనాభా ఆధారంగా వార్డుల సంఖ్యను నిర్ణయిస్తూ ఆదేశాలు జారీచేసింది. ఈ క్రమంలో జీవీఎంసీ పరిధిలో ప్రస్తుతం ఉన్న 98 వార్డులను 120కి పెంచుతూ పునర్విభజన చేపట్టాలంటూ ఏప్రిల్‌లో ఉత్తర్వులు జారీచేసింది. జీవీఎంసీ అధికారులు 120 వార్డులుగా విభజిస్తూ పునర్విభజన చేపట్టారు. ప్రాథమిక ముసాయిదాను తయారుచేసి నోటిఫికేషన్ జారీ చేసి ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. మొత్తం 2,667 అభ్యంతరాలు, అభిప్రాయాలు అధికారులకు అందగా వాటిలో పరిగణనలోకి తీసుకోదగిన వాటి ఆధారంగా వార్డుల సరిహద్దులను సవరించి తుది ముసాయిదాను ప్రభుత్వానికి పంపించేందుకు సన్నద్ధమవుతున్న తరుణంలో జనగణన జరుగుతున్న సమయంలో పునర్విభజన చేయడం సరికాదని, దీనిని నిలువరిస్తూ ఆదేశాలు ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిని పరిశీలనకు తీసుకున్న హైకోర్టు వార్డుల పునర్విభజన ప్రక్రియపై స్టే విధించింది. ఇటీవల కాలంలో వార్డుల పునర్విభజన ప్రక్రియపై దాఖలైన పిటిషన్‌పై పలుమార్లు విచారణ జరిపిన హైకోర్టు జనాభా లెక్కలకు, వార్డుల పునర్విభజనకు సంబంధం లేదని, జీవీఎంసీ సరిహద్దును మార్చకుండా కేవలం అంతర్గతంగా వార్డుల పునర్విభజన మాత్రమే చేస్తున్నందున పిటిషన్‌పై విచారణ జరపాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతూ గురువారం కొట్టివేసింది. రాష్ట్రవ్యాప్తంగా వార్డుల పునర్విభజనను నిలిపివేయాలంటూ దాఖలైన అన్ని పిటిషన్లపైన హైకోర్టు ఇదే నిర్ణయం తీసుకుంది. దీంతో జీవీఎంసీ ఎన్నికల నిర్వహణకు న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయినట్టయింది.

హైకోర్టు తీర్పుతో జీవీఎంసీ అధికారులు వార్డుల పునర్విభజన ప్రక్రియను తిరిగి ప్రారంభించారు. ఇప్పటికే ప్రాథమిక ముసాయిదాపై ప్రజల నుంచి అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత తుది ముసాయిదాను తయారుచేసి ప్రభుత్వానికి పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే వార్డుల పునర్విభజనకు సంబంధించిన తుది ముసాయిదాను విడుదల చేసేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. పునర్విభజన ప్రక్రియపై ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ రాగానే నోటిఫికేషన్ జారీచేసి తిరిగి ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాల్సి ఉంటుంది. మరోమారు ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రభుత్వం వార్డుల సరిహద్దులను నిర్ధారిస్తూ గెజిట్ జారీచేస్తుంది. మరోవైపు ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరనుంది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ జారీచేసి, నోటిఫికేషన్ జారీచేసి ఎన్నిక నిర్వహించనుంది. ఈ మొత్తం ప్రక్రియను అక్టోబరు చివరినాటికి పూర్తిచేస్తేనే కేంద్ర ప్రభుత్వం నుంచి 16వ ఆర్థిక సంఘం నిధులు విడుదలవుతాయి. కాబట్టి ఆలోగా ఎన్నికలు పూర్తిచేసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

మంగళగిరి లోని అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి న్యాయ స్థానానికి 21 పోస్టులు మంజూరు

మంత్రివర్గ సమావేశంలో ఆమోదం

అమరావతి,సెప్టెంబరు 03 (రిపబ్లిక్ న్యూస్):



గుంటూరు జిల్లా మంగళగిరిలోని అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి న్యాయస్థానానికి 21 పోస్టులు మంజూరు చేస్తూ మంత్రివర్గ సమావేశంలో ఆమోదించినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గురువారం అమరావతి వెలగపూడి సచివాలయం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఇందులో న్యాయశాఖకు సంబంధించి ఆమోదం లభించిన అంశానికి సంబంధించిన వివరాలను న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. గతంలో ప్రభుత్వం జీవో ఎంఎస్ -6 ద్వారా 23-01-2023 న మంగళగిరిలో జిల్లా అదనపు, సెషన్స్ జడ్జి న్యాయస్థానం ఏర్పాటు కు అనుమతి మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. అయితే న్యాయస్థానం నిర్వహణ కు సంబంధించి సిబ్బందిని అప్పుడు నియమించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం మంగళగిరి శాసనసభ్యుడు, మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్& కమ్యూనికేషన్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ న్యాయస్థానం కు నిర్వహణ సిబ్బంది తో పాటు, పునరావృత (రికరింగ్), పునరావృతేతర (నాన్- రికరింగ్)వ్యయాలను భరించేందుకు అవసరమైన బడ్జెట్ ను మంజూరు చేయాలని ప్రభుత్వం దృష్టికి ప్రతిపాదనను తీసుకురావడం జరిగిందన్నారు.మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను దృష్టిలో పెట్టుకొని మంగళగిరి లోని జిల్లా అదనపు, సెషన్స్ జడ్జి న్యాయస్థానం నిర్వహణకు 21 పోస్టులు మంజూరు చేస్తూ మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపడం జరిగిందని మంత్రి ఫరూక్ వివరించారు.ప్రజలకు న్యాయసేవలు చేరువ చేయడంతో పాటు సత్వర న్యాయం అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

జెలెన్‌స్కీతో జైశంకర్ కీలక భేటీ

ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్న భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్.. అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. భారత్-ఉక్రెయిన్ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంతో పాటు రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే మార్గాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు భారత్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.జైశంకర్‌తో భేటీ అనంతరం జెలెన్‌స్కీ 'ఎక్స్'లో స్పందించారు. "ఈ అన్యాయమైన

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటేనే

ఉత్తమ వైద్య ఉపాధ్యాయులుగా గుర్తింపు

ఎప్పటికప్పుడు బోధనా పద్ధతుల్లో కొత్త మెలకువలు నేర్చుకోవాలి: అడిషనల్ డైరెక్టర్ డా. కె. చిట్టి నరసమ్మ

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 3)



బోధనా నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటేనే ఉత్తమ వైద్య ఉపాధ్యాయులుగా గుర్తింపు లభిస్తుందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ అన్నారు.కర్నూలు మెడికల్ కాలేజీలోని మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్‌లో ఎన్ఎంసీ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగిసింది. మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ సమన్వయకర్త ప్రొఫెసర్ డాక్టర్ సింధియా శుభప్రద ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి డాక్టర్ చిట్టి నరసమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య విద్యను బోధించే అధ్యాపకులు తమ బోధనా నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఆధునిక బోధనా విధానాలు, విద్యార్థులకు మెరుగైన రీతిలో విషయాలను అర్థమయ్యేలా వివరించే పద్ధతులపై అవగాహన పెంచుకోవడం ద్వారా ఉత్తమ వైద్య ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందవచ్చన్నారు.ఈ శిక్షణ కార్యక్రమానికి నోడల్ సెంటర్‌గా వ్యవహరించిన భాస్కర మెడికల్ కాలేజీ నుంచి ఎక్స్‌టర్నల్ రిసోర్స్ ఫ్యాకల్టీగా, అబ్జర్వర్‌గా శాంతిరామ్ మెడికల్ కాలేజీ ఆర్థోపెడిక్స్ విభాగం ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ పశుమర్తి సుజిత్ దేవప్రసాద్ హాజరయ్యారు.

కార్యక్రమంలో మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్‌కు చెందిన డాక్టర్ విశాల, డాక్టర్ లక్ష్మీబాయి, డాక్టర్ అరుణ, డాక్టర్ కుముద, డాక్టర్ గాయత్రి, డాక్టర్ భాను ప్రకాష్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సురేంద్ర, డాక్టర్ జియావుల్ హక్ తదితరులతో పాటు సుమారు 30 మంది వైద్యులు శిక్షణలో పాల్గొన్నారు.

మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణలో వైద్య అధ్యాపకుల బోధనా నైపుణ్యాల అభివృద్ధి, ఆధునిక బోధనా విధానాలు, ఎన్ఎంసీ మార్గదర్శకాలకు అనుగుణంగా బోధనా పద్ధతులపై అవగాహన కల్పించారు.

కారుణ్య నియామకం కింద హోంగార్డు ఉద్యోగం

మృత హోంగార్డు భార్యకు నియామక ఉత్తర్వులు అందజేసిన ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్

కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 3)



విధి నిర్వహణలో ఉన్న సమయంలో భర్తను కోల్పోయిన హోంగార్డు కుటుంబానికి పోలీసు శాఖ అండగా నిలిచింది. కారుణ్య నియామకం కింద ఆయన భార్యకు హోంగార్డు ఉద్యోగాన్ని కల్పించింది.

కర్నూలు యూనిట్‌లో హోంగార్డుగా విధులు నిర్వహించిన కే. కృష్ణ ఈ ఏడాది ఏప్రిల్ 18న గుండెపోటుతో మృతి చెందారు. ఆయన కుటుంబ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కారుణ్య నియామకం కింద కృష్ణ భార్య శ్రీమతి కే. సునీతకు హోంగార్డు ఉద్యోగం కల్పిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్. కృష్ణమోహన్ సునీతకు హోంగార్డు ఉద్యోగ నియామక ఉత్తర్వుల పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పోలీసు శాఖ తరఫున ఆమెకు అన్ని విధాలా సహకారం అందిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు హోంగార్డ్స్ ఇన్‌చార్జ్ ఏఆర్ఎస్ఐ ఎస్.ఎల్. కాంతారెడ్డితో పాటు హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూలు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్

తొలి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభం

రాష్ట్ర కోటా కింద ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం.. మొదటి రోజే 34 మంది విద్యార్థుల చేరిక

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 3)



కర్నూలు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం రాష్ట్ర కోటా కింద అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ విషయాన్ని అడిషనల్ డీఎంఈ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర కోటా కింద ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ ఈ నెల 7వ తేదీ వరకు కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు. సెలవు రోజుల్లో సైతం అడ్మిషన్ల ప్రక్రియకు అంతరాయం లేకుండా కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికే నేషనల్ కోటా కింద అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిందని వివరించారు.అడ్మిషన్ల ప్రారంభమైన తొలిరోజే 34 మంది విద్యార్థులు కర్నూలు మెడికల్ కాలేజీలో చేరినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ హరిచరణ్, డాక్టర్ సింధియా శుభప్రద, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి, ప్రొఫెసర్, హెచ్ఓడీ ఫార్మసీ డాక్టర్ రాజేష్‌తో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



అనంతపురం కల్చరల్,
సెప్టెంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):



నగరంలోని బచ్చన్ స్కూల్‌లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. పాఠశాల చైర్‌పర్సన్ శాలి దాదా గాంధీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు చిన్నారుల సందడి, కృష్ణతత్వాన్ని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహ్లాదకరంగా సాగాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికలు తదితర పౌరాణిక పాత్రల వేషధారణలో ముస్తాబై సందడి చేశారు.

చిన్నారుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు:చిన్నారులు ప్రదర్శించిన వివిధ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి. సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన చిన్నారుల ప్రదర్శనలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు. చిన్నారుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్‌పర్సన్ శాలి దాదా గాంధీ చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూలీ నంబర్ 1



ఇది వెంకటేష్ సినిమా కాదు

బతుకు తెరువు కోసం వలసొచ్చిన రాజీవ్ జీవితం

మండుటెండలోనే వేరుశనగ కాయల విక్రయం

అనంతపురం అర్బన్,
సెప్టెంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):



"కూలీ నంబర్ వన్ ".. ఈ పేరు వినగానే టాలీవుడ్ హీరో వెంకటేష్ నటించిన సినిమా గుర్తుకొస్తుంది. కానీ అనంతపురం నగరంలో మాత్రం ఓ సాధారణ వలస కూలీ తన కష్టంతో జీవిత గమ్యం సాగిస్తున్నాడు.పొట్టకూటి కోసం సొంత ప్రాంతాన్ని వదిలి వందల కిలోమీటర్లు దాటి వచ్చిన అతడు.. మండుటెండను సైతం లెక్కచేయకుండా నాణ్యమైన వేరుశనగ కాయలను విక్రయిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.

వలస వచ్చినా.. కష్టపడితే ఎక్కడైనా బతకవచ్చు

రాజస్థాన్ రాష్ట్రంలోని జ్యోతి పూర్ ప్రాంతానికి చెందిన రాజీవ్ నాలుగేళ్ల క్రితం ఉపాధి కోసం అనంతపురానికి వచ్చాడు. తనకు పరిచయం లేని ప్రాంతం.. పూర్తిగా భిన్నమైన భాష.. అయినా కుటుంబాన్ని పోషించుకోవాలన్న పట్టుదల అతడిని వెనక్కి తగ్గనివ్వలేదు. నాలుగేళ్లుగా అనంతపురంలోనే ఉంటూ వేరుశనగ కాయల విక్రయాన్ని జీవనోపాధిగా మార్చుకున్నాడు.ఫోర్ట్ టౌన్ పోలీస్ స్టేషన్ వెనుక ప్రాంతంలో ప్రతిరోజూ తన వేరుశనగ కాయలతో కనిపించే రాజీవ్.. ఎండ ఎంత తీవ్రంగా ఉన్నా తన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. తాను పుట్టిన ప్రాంతాన్ని వదిలి వలస వచ్చినా.. కష్టపడితే ఎక్కడైనా బతకవచ్చని తన జీవితంతో చాటుతున్నాడు.

భాష పూర్తిగా రాకపోయినా .. నాణ్యతే పెట్టుబడిగా..

రాజీవ్ వ్యాపారంలో ప్రధాన ఆకర్షణ వేరుశనగ కాయల నాణ్యత. సాధారణంగా మార్కెట్‌లో లభించే వాటితో పోలిస్తే నాణ్యమైన కాయలను ఎంపిక చేసి విక్రయిస్తున్నాడు. భాష పూర్తిగా రాకపోయినా.. తన ఉత్పత్తి నాణ్యతతోనే వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించుకున్నాడు. ప్రస్తుతం ఒక కిలో పచ్చి వేరుశనగ కాయలను రూ.180కు, కాల్చిన వేరుశనగ కాయలను రూ.200 వరకు విక్రయిస్తున్నట్లు రాజీవ్ తెలిపాడు. సుమారు 40 కిలోల వేరుశనగ కాయల ప్యాకెట్‌ను రూ.7 వేల వరకు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నాడు.

తన కష్టంతో " కూలీ నంబర్ వన్ "గా రాజీవ్

అసలే వలస జీవితం.. దానికి తోడు అనంతపురం మండు టెండలు. అయినప్పటికీ రాజీవ్ మాత్రం తన కుటుంబ భవిష్యత్తు కోసం ప్రతిరోజూ కష్టపడుతున్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వ్యాపారం చేస్తూ వచ్చే ఆదాయంతో కుటుంబ అవసరాలను తీర్చుకుంటున్నాడు.

జీవితం నేర్పే పాఠాలు పుస్తకాల్లో మాత్రమే ఉండవు. కొందరి జీవితాలే మనకు గొప్ప పాఠాలుగా నిలుస్తాయి. రాజీవ్ జీవితం కూడా అలాంటి ఉదాహరణే. భాష తెలియని ప్రాంతంలో వలస వచ్చి, ఎండను సైతం లెక్కచేయకుండా, నాణ్యతను నమ్ముకుని వ్యాపారం చేస్తూ జీవనోపాధి పొందుతున్న తీరు పలువురిని ఆకట్టుకుంటోంది. స్థానికంగా పెద్ద పరిచయాలు కూడా లేవు. ఉన్నదల్లా కష్టపడాలన్న తపన, కుటుంబాన్ని పోషించాలన్న బాధ్యత నమ్మకం. అందుకే పని చిన్నదా పెద్దదా అనేది కాదు.. దానిని ఎంత నిజాయితీగా చేస్తున్నామన్నదే ముఖ్యం. వెంకటేష్ సినిమా " కూలీ నంబర్ వన్ " తెరపై అలరించి ఉండొచ్చు. కానీ అనంతపురంలో మాత్రం రాజీవ్ అనే వలస జీవి తన కష్టంతో " కూలీ నంబర్ వన్ "గానే ఎదుగుతున్నాడు ఇది జగమెరిగిన సత్యం.

ఈ-ఆటోల డ్రైవర్లు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

తమకు కేటాయించిన ప్రాంతాల్లో 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాలి.. నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 3)

నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఎలక్ట్రిక్ ఆటోలను సమర్థవంతంగా వినియోగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. ఈ-ఆటోల డ్రైవర్లు క్రమశిక్షణ, బాధ్యత, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.

విశాల్ మార్ట్ సమీపంలోని ఈ-ఆటోల ఛార్జింగ్ స్టేషన్‌ను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ-ఆటోల పార్కింగ్, గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ పాయింట్, ఛార్జింగ్ పాయింట్ల పనితీరును తనిఖీ చేసి, డ్రైవర్లతో మాట్లాడారు. కొత్తగా విధుల్లో చేరిన డ్రైవర్లు నగరపాలక సంస్థ కుటుంబంలో సభ్యులేనని కమిషనర్ పేర్కొన్నారు. తమకు కేటాయించిన ప్రాంతాల్లో 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. చెత్త సేకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

ఈ-ఆటోల నిర్వహణలో ఏవైనా సాంకేతిక లేదా ఇతర సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత ఏజెన్సీ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ఆటోలను క్రమం



తప్పకుండా నిర్వహిస్తూ, చెత్త సేకరణకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు.

కార్యక్రమంలో డీఈఈలు పవన్ కుమార్ రెడ్డి, నరేష్, శానిటరీ సూపర్‌వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్ మునిస్వామి, వెహికల్ ఇన్‌చార్జి కురుబ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 20లోగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపాలి

తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి: కలెక్టర్ డా. ఏ. సిరి





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 3)జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. నవంబర్ 20వ తేదీలోగా జిల్లాలోని అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నీటితో నింపాలని సూచించారు.జిల్లాలో తాగునీటి పరిస్థితి, రిజర్వాయర్లు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీటి నిల్వలపై జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు, హంద్రీనీవా, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల ఎస్ఈలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న తాగునీటి పరిస్థితి, నీటి లభ్యత, రిజర్వాయర్లు, ట్యాంకుల్లోని నీటి నిల్వల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నవంబర్ 20వ తేదీలోగా అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో తాగునీటి సమస్య రాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైన చోట నీటి వనరుల లభ్యతను ముందుగానే అంచనా వేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై కూడా దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.టెలీకాన్ఫరెన్స్‌లో కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, హంద్రీనీవా ఎస్ఈ రాజన్‌బాబు, ఇరిగేషన్ ఎస్ఈ శైలేశ్వర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కారు ప్రమాదంలో ఏఎస్ఐ మృతి
కుటుంబానికి గ్రూప్ పర్సనల్
యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



నంద్యాల క్రైం, సెప్టెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా ఆళ్లగడ్డ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సురేష్ రెడ్డి జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందారు. పోలీసు శాఖలో సేవలందించిన సురేష్ రెడ్డి కుటుంబానికి పోలీసు శాఖ తరఫున గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ.20,80,000 విలువైన చెక్కు చీఫ్ ఆఫీస్ నుండి అందింది. సదరు చెక్కును నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ గురువారం సురేష్ రెడ్డి భార్యకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ ఎల్లప్పుడూ తన సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటుందని,పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి శాఖ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నా.ఖాదర్ భాషా, పరిపాలన విభాగం అధికారులు వీరన్న, కవిత, నంద్యాల జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామినాయక్ పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల లో కృష్ణాష్టమి వేడుకలు



పాణ్యం, ప్రతినిధి సెప్టెంబర్ 03, (ప్రజా రిపబ్లిక్ న్యూస్),శాంతిరామ్ కళాశాల ప్రాంగణంలో కృష్ణాష్టమిని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు . వేడుకల ద్వారా విద్యార్థులు, సిబ్బందిలో ప్రేమ, కరుణ, సమానత్వం, ధర్మం వంటి శాశ్వత సందేశాలు వెల్లివిరిశాయి. శ్రీకృష్ణ భగవానుడి బోధనల సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను చాటిచెప్పే సాంప్రదాయ కార్యక్రమాలతో ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రహ్మణ్యం ఈ పవిత్రమైన సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత, వృత్తి జీవితాల్లో ప్రేమ, ధర్మం, సామరస్యం, నిస్వార్థ సేవ వంటి విలువలను పాటించాలని ప్రోత్సహించారు.ఎ. రామదేవి సమన్వయంతో కళలు, సాంస్కృతిక కమిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. విభాగాధిపతులు, అధ్యాపక బృందం, విద్యార్థులు ఈ వేడుకల్లో చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా, చిరస్మరణీయంగా మార్చారు.

ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 3 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ అమోపా వారి ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరాన్ని 6-9-2026ఆదివారం రోజున అమోపా సేవాసదన్ అమ్మవారిశాల యందు ఏర్పాటు చేశామని ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు కంటి వైద్య సేవలు అందిస్తామని. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ హాజరైవుతారని. డాక్టర్ పి. సుధాకర్ రావు సారథ్యంలోని వైద్య బృందం వైద్య సేవలు అందిస్తారని ఈ గొప్ప. సేవా కార్యక్రమానికి మెడి ఐ కేర్ హాస్పిటల్ హైదరాబాద్ అధినేత రంజిత్ కుమార్ సహాయ సహకారాలు అందించారాని. ఈ మెగా కంటి వైద్య శిబిరంలో ఆధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిరవహిస్తారని. ఆరోగ్య శ్రీ మరియు ఈ హెచ్ ఎస్ కార్డు వున్నవారికి సుశీల నేత్రలయం కర్నూల్ నందు ఉచితంగా శుక్లం అపరేషన్ చేస్తారని. అవసరమైన వారికీ ఉచితంగా కంటి అద్దాలు మందులు ఇస్తామని తెలిపారు. అవసరం ఐన వారు ఈ క్రింది వారిని సంప్రదించవలసిందిగా అమోపా వారు కోరారు. జి వెంకట సుబ్బయ్య 9247298955,సి. పోలయ్య 9849357985నెంబర్లు కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవలసిందిగా కోరారు.

నిచ్చితార్థ వేడుకకు హాజరైన. భూమా కిషోర్ రెడ్డి

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 3 రిపబ్లిక్ న్యూస్



ఆళ్లగడ్డ పట్టణంలోని ఏ.వి.ఫంక్షన్ హాల్లో జరిగిన ఏ ఎన్ ఆర్ చికెన్ సెంటర్ యజమాని సోదరుడు మహబూబ్ హుస్సేన్ ఏ ఎన్ ఆర్ 2 చికెన్ సెంటర్ యజమాని కుమార్తె నిశ్చితార్థము కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి.

ఎస్ వి మోహనరెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గుంగుల బ్రిజేంద్రారెడ్డి






ఆళ్లగడ్డ సెప్టెంబర్ 3 రిపబ్లిక్ న్యూస్ కర్నూల్ పట్టణంలోని సెయింట్ జోసఫ్ కాలేజ్ నందు కర్నూల్ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మరియు మాజీ శాసనసభ్యులు యస్వీ మోహన్ రెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్రారెడ్డి అనంతరం వివాహ రిసిప్సెన్ కు హాజరైన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం

సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం

చిప్పగిరి, సెప్టెంబర్, 3,(రిపబ్లిక్ న్యూస్)



పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్న దానికి ఇదే నిదర్శనం అని,చిప్పగిరి మండల పరిధిలోని కుందనగుర్తి గ్రామంలో ముట్లూరి నాగమ్మ అను వృద్ధురాలు పింఛను గత వైసిపి ప్రభుత్వం లో తొలగించడం జరిగిందని ,ఈ విషయాన్ని ఆలూరు తాలూకా ఆస్పరి మండలం సంజీవిని కార్యక్రమం ప్రోగ్రాం కి విచ్చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి టిడిపి ఇన్చార్జివర్యులు వైకుంఠం జ్యోతి తీసుకువెళ్లగా తక్షణమే అక్కడ ఉన్నటువంటి అధికారులకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వినతిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అక్కడ ఉన్నటువంటి కలెక్టర్ గారికి చెప్పడం జరిగిందని,

సీఎం ఆదేశాల మేరకు ఈ రోజు ఆమెకు కూటమి ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయడం జరిగిందని, ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు గురువారం ముట్లూరి నాగమ్మ వారి ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ అందించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రభాకర్, కుందనగుర్తి గ్రామ అధ్యక్షుడు హేమాంజనేయులు, కొండా రామగోవిందు, సురేష్, లాలప్ప, తదితరులు పాల్గొన్నారు.ం

టీడీపీ నాయకుడు గురు స్వామి యాదవ్ మృతి

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 3 రిపబ్లిక్ న్యూస్



ఆళ్లగడ్డ మండలం బానిపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు శ్రీ. గురుస్వామి యాదవ్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అక్కడికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇవ్వడం జరిగింది.

విశిష్ట సేవలకు వీడ్కోలు

ఘనంగా ఏ. గోవిందప్ప పదవీ విరమణ సన్మాన సభ







అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):

రాష్ట్ర ఆడిట్ శాఖ జోన్4, కర్నూలు ప్రాంతీయ ఉప సంచాలకులుగా 35 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించిన ఏ. గోవిందప్ప గురువారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్టేట్ ఆడిట్ సిబ్బంది, సహచరులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన సభ నిర్వహించారు.

విధి నిర్వహణలో రాజీ పడని నిబద్ధత

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గోవిందప్ప ఉద్యోగ జీవితంలో ఎప్పుడూ విధి నిర్వహణలో రాజీపడకుండా నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ, తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగేవారని తెలిపారు. ఉద్యోగం పట్ల ఉన్న ప్రత్యేక నిబద్ధత, క్రమశిక్షణ ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయని అన్నారు.

ఉన్నత లక్ష్యంతో ఉద్యోగ ప్రస్థానం

గోవిందప్ప మాట్లాడుతూ చిన్ననాటి నుంచి పొలాల్లో పనిచేస్తూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో కష్టపడ్డానని తెలిపారు. అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయం, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో చదువుకున్నానని చెప్పారు. అనంతరం సివిల్ సర్వీసెస్ కోచింగ్ తీసుకున్నానని, గ్రూప్1 సాధించాలనే పట్టుదల ఉండేదన్నారు. సివిల్ సర్వీసెస్ పరీక్ష రాసినప్పటికీ ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించి సేవ చేయాలనే తపనతో ముందుకు సాగానని తెలిపారు. 35 ఏళ్ల ఉద్యోగ ప్రస్థానంలో వివిధ బాధ్యతలు నిర్వహించడం సంతృప్తినిచ్చిందన్నారు. తనతో కలిసి పనిచేసిన సహచరులు ప్రస్తుతం వివిధ హోదాల్లో ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

తనవారిగా భావించే గొప్ప మనస్తత్వం ఆయనది

కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గోవిందప్ప తక్కువగా మాట్లాడుతారని, అవసరమైనంత మాత్రమే మాట్లాడటం ఆయన ప్రత్యేకత అన్నారు. ఎవరినీ తక్కువ చేసి మాట్లాడటం తాము ఎప్పుడూ చూడలేదని, ప్రతి ఒక్కరినీ తనవారిగా భావించే గొప్ప మనస్తత్వం ఆయనదని తెలిపారు. ఆయనలోని ఉత్సాహం, ఎనర్జీ అందరికీ స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.గోవిందప్ప జీవితంలో ఆయన సతీమణి అందించిన సహకారం ఎంతో కీలకమని కుటుంబ సభ్యులు తెలిపారు. గోవిందప్పకు ఒక కుమారుడు ఉండగా, ఆయన సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో



కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలి

35 ఏళ్ల సుదీర్ఘ సేవలను విజయవంతంగా పూర్తి చేసుకుని పదవీ విరమణ చేస్తున్న గోవిందప్ప భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో సాగాలని సిబ్బంది, సహచరులు, బంధుమిత్రులు ఆకాంక్షించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గోవిందప్పను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో స్టేట్ ఆడిట్ శాఖ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, జిల్లా ఆడిట్ అధికారి వై. ఇందిర, ఆడిట్ అధికారి భానుమతి, సహాయ ఆడిట్ అధికారులు కే.రాధిక, శ్రీనివాస్ రెడ్డి, ఉమాదేవి, డివిఎన్ కృష్ణ, జిల్లా ఆడిట్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల హక్కుల సాధనయే ప్రధాన అజెండాగా ఆళ్లగడ్డ తాలూకా జేఏసీ సమావేశం.

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 3 రిపబ్లిక్ న్యూస్





ఏపీ జె ఏ సి ఉద్యోగుల హక్కులు, న్యాయమైన డిమాండ్లు మరియు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు అయినా పి ఆర్ సి , పెండింగ్ డి ఏ లు, ఐ ఆర్ సరెండర్ లీవులు తదితర సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఏపీ జె ఏ సి మరియు ఏపీ ఎన్ జి జి ఓస్ అసోసియేషన్ చైర్మన్ విద్యాసాగర్ పిలుపుమేరకు ఆళ్లగడ్డ తాలూకా యూనిట్ తరఫున సంపూర్ణ మద్దతు మరియు సంఘీభావాన్ని తెలియజేస్తూ ఈ రోజు సాయంత్రం 4 గంటలకు ఆళ్లగడ్డ పురపాలక సంఘము నందు ఆళ్లగడ్డ తాలూకా జేఏసీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ విభాగాల వారిని ఆహ్వానించడం జరిగినది ఈ కార్యక్రమంలో సెప్టెంబర్ 5వ తారీఖున ఏపీ జేఏసీ తీసుకొనబోయే కార్యాచరణకు అనుగుణంగా పనిచేయుటకు ఒక సన్నాహక సమావేశం గా నిర్వహించడం జరిగినది.

ఆళ్లగడ్డ తాలూకా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి, మన న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈనెల 5వ తారీఖున జరగబోవు రాష్ట్ర జేఏసీ తీసుకునే ఏ నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామనే తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకా జేఏసీ జేఏసీ ప్రెసిడెంట్ ఐ నాగార్జున రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శివ శంకర్, సెక్రటరీ బాలస్వామి, పి ఆర్ టి యు నాయకులు భార్గవ్, ఎస్ టి యు నాయకులు లక్ష్మీ నరసయ్య, ట్రెజరర్ శివచంద్రారెడ్డి, మరియు జాయింట్ సెక్రటరీ చెన్నకేశవరెడ్డి, మహిళా సభ్యులు రమాదేవి, మరియు ఈసీ మెంబర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

వైద్య సేవలు అత్యంత కీలకం

కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి -కాంట్రాక్ట్ జేఏసీ చైర్మన్ దిన్నె శరత్‌బాబు

అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):

వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులు అందిస్తున్న సేవలు అత్యంత కీలకమైనవని కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దిన్నె శరత్‌బాబు పేర్కొన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన పెన్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా అనంతపురంలో మానవహారం నిర్వహించారు. జేఏసీ చైర్మన్ దిన్నె శరత్‌బాబు, కో-చైర్మన్ టి.వెంకటనారాయణ, కన్వీనర్ పి.లావణ్య ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నీషియన్స్ (ఏపీ ఎం.ఎల్.టి) అసోసియేషన్ సంఘీభావం ప్రకటించింది. సంఘం కార్యవర్గ సభ్యులతో పాటు జిల్లాలోని వివిధ పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్), ఎస్ఎస్‌హెచ్ ల్యాబ్ టెక్నీషియన్లు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్టులు, ఇతర ఉద్యోగులు పాల్గొని మద్దతు తెలిపారు.



సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలి

ఈ సందర్భంగా ఏపీ ఎం.ఎల్.టి అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరంతరం కీలకమైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వం వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న కార్యక్రమాలకు తమ సంఘం సంపూర్ణ మద్దతు, సంఘీభావం ఉంటుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఏపీ ఎం.ఎల్.టి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.జఫ్రూళ్ల, జిల్లా కార్యదర్శి ఎస్.వేణుగోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.సుదర్శన్ శర్మ, ఎం.రామ్మోహన్, కార్యవర్గ సభ్యులు టి.మధు, ఎన్.హెచ్.ఎం జిల్లా అధ్యక్షుడు వై.శ్రీనివాసరెడ్డి, ఏపీ జీసీఎన్ఏ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంతి, అనంతపురం జిల్లా మెడికల్ అండ్ కాంట్రాక్ట్ జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.హేమలత, శివకృష్ణ, వన్నూరు వలి, ఉపేంద్ర, రాజగోపాల్, మహబూబ్‌బాషా, శివరాజ్, మహేష్, జ్యోతి, నాగలక్ష్మి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

మహానంది, సెప్టెంబర్ 03, (రిపబ్లిక్ న్యూస్)




జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కో కన్వీనర్ కాకర్ల శివ తెలిపారు. గురువారం మహానందిలో ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 9 మంది జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తి భద్రత కోసం సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయాలని, ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకుని సంఘ కార్యకలాపాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈనెల 20న నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జరిగే ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రథమ మహాసభలో జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కృష్ణమూర్తి బాబు, వెంకట శివయ్య, భూమా మహేష్, ఎస్ డి. ఎం రఫి,చల్లా శ్రీనివాసులు,చంద్రమోహన్, రాము, సోమశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

వెట్టి చాకిరీ నిర్మూలన చట్టంపై అవగాహనతో సమర్థవంతంగా అమలు చేయాలి

వెట్టి చాకిరీ బాధితులను గుర్తించి తక్షణమే విముక్తి కల్పించాలి: ఏఎస్పీ ఖాదర్ బాషా





నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)
వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం రూపొందించిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, వెట్టి చాకిరీకి గురవుతున్న వారిని గుర్తించి తక్షణమే విముక్తి కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు ఎస్పీ ఖాదర్ బాషా సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశాల మేరకు జిల్లా మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం, 1976పై అధికారులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, కార్మిక శాఖ అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, డీఆర్డీఏ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు సంబంధించి చట్టపరమైన నిబంధనలు, వెట్టి చాకిరీ కార్మికులను గుర్తించే విధానం, బాధితులను తక్షణమే వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించే ప్రక్రియ, వారి పునరావాసం తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. అలాగే వెట్టి చాకిరీ నుంచి విముక్తి పొందిన బాధితులకు ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర పునరావాస పథకం ద్వారా అందించే సహాయం, పునరావాస చర్యలు, బాధితుల సామాజిక, ఆర్థిక స్థిరత్వానికి చేపట్టాల్సిన చర్యలను వివరించారు. వెట్టి చాకిరీ నిర్మూలన అనేది కేవలం ఒక శాఖకు సంబంధించిన బాధ్యత కాదని, రెవెన్యూ, పోలీస్, కార్మిక, సాంఘిక సంక్షేమ, విద్యా, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలు సమన్వయంతో పనిచేయడం ద్వారా మాత్రమే ఈ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని ఏఎస్పీ ఖాదర్ బాషా పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అనుమానాస్పద పరిస్థితులను గుర్తించి, బాధితుల హక్కులను పరిరక్షిస్తూ, చట్ట ప్రకారం వేగవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా వెట్టి చాకిరీ నిర్మూలన చట్టంపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించడంతో పాటు, బాధితులను గుర్తించడం నుంచి విముక్తి, పునరావాసం వరకు చేపట్టాల్సిన చర్యలపై స్పష్టత కల్పించారు.

పుట్టపర్తిని సుందర పట్టణంగా తీర్చిదిద్దాలి

మూడు నెలల్లో స్పష్టమైన మార్పు కనిపించాలి -జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

శ్రీ సత్య సాయి ప్రతినిధి, సెప్టెంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):
అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు పొందిన పుట్టపర్తిని పరిశుభ్రంగా, సుందరంగా, అన్ని మౌలిక వసతులతో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు.గురువారం పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, పన్నుల వసూళ్లు, ఉద్యోగుల విధుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
ఈ సందర్భంగా పట్టణంలో ఎక్కడా చెత్తాచెదారం, మురుగునీరు కనిపించకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచేలా ఇంటి పన్నులు, ఇతర బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.





విధులకు సక్రమంగా హాజరుకాని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై ఛార్జ్‌మెమోలు జారీ చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.
రాబోయే మూడు నెలల్లో పట్టణ అభివృద్ధిలో స్పష్టమైన మార్పు కనిపించేలా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.

ప్రజలకు మెరుగైన తాగునీరు, మౌలిక వసతులు అందాలి
ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి మున్సిపాలిటీపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రజలకు మెరుగైన తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, ఇతర మౌలిక వసతులు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సమీక్షలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్, మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో సువర్ణ, కమిషనర్ శ్రీనివాసులు, పబ్లిక్ అండ్ హెల్త్ డీఈ నరసింహమూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయ అభివృద్ధి పనులు వేగవంతం

సెప్టెంబర్ నెలాఖరులోగా మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి: కలెక్టర్ డా. ఏ.సిరి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 3)
కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో కేంద్రీయ విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యాక్రీడా ప్రగతిపై సమీక్షించారు. నిర్వహణ, మరమ్మతుల కింద మంజూరైన మౌలిక వసతుల పనులన్నింటినీ సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ ప్రియదర్శిని మాట్లాడుతూ రూఫ్ వాటర్‌ప్రూఫింగ్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, ఫ్లోర్ ట్రీట్‌మెంట్ పనులు 85 శాతం పూర్తయ్యాయని కలెక్టర్‌కు వివరించారు. రోడ్డు పనులకు కూడా మంజూరు లభించిందని, మిగిలిన పనులకు ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పీఎం శ్రీ పథకం కింద 202425 ఆర్థిక సంవత్సరంలో 98 శాతానికి పైగా, 202526లో 93.85 శాతం నిధులను వినియోగించినట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు. విద్యార్థుల విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రస్తుతం ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వచ్చే ఏడాది ఈ సంఖ్యను రెట్టింపు చేసే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.
అదేవిధంగా 10వ, 12వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, మౌలిక వసతుల పరంగా మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.
సమావేశంలో పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ గణిత ఉపాధ్యాయుడు షేక్షావలి, సీజీఈడబ్ల్యూసీసీ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ జనార్దన్ రెడ్డి, టెక్నికల్ మెంబర్ రాజా తదితరులు పాల్గొన్నారు.



రాప్తాడు అభివృద్ధికి ఆర్డీటీ సహకారం కీలకం

విద్య, వైద్య సేవల విస్తరణపై పరిటాల సునీత



అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్):
రాప్తాడు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గ్రామీణ పేదలు, వెనుకబడిన వర్గాలకు విద్య, వైద్యం, సంక్షేమ సేవలు మరింత చేరువ చేయడంలో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) అందిస్తున్న సేవలు కీలకమని పేర్కొన్నారు.ఆర్డీటీ వ్యవస్థాపకులు దివంగత ఫాదర్ ఫెర్రర్ సతీమణి అన్నే ఫెర్రర్, సంస్థ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌ను అనంతపురంలోని ఆర్డీటీ కార్యాలయంలో పరిటాల సునీత గౌరవపూర్వకంగా కలిశారు.

గ్రామీణ ప్రజల కోసం చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకం
ఈ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాల సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.





మారుమూల గ్రామాల్లో ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్య సేవలు అందేలా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధికి మరింత అవసరమున్న గ్రామాలను గుర్తించి, అక్కడ మౌలిక వసతులతో పాటు విద్యా, వైద్య సదుపాయాలను బలోపేతం చేయాలని అన్నారు. పేద, బలహీన వర్గాల పిల్లలకు మెరుగైన విద్య అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని పేర్కొన్నారు.
ఫాదర్ ఫెర్రర్ ఆశయాలతో ఆర్డీటీ సంస్థ గ్రామీణ ప్రజల కోసం చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని పరిటాల సునీత అభినందించారు. రాప్తాడు నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆర్డీటీ సేవలను మరింత విస్తరించేందుకు సంస్థతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు స్వచ్ఛంద సంస్థల సేవలు తోడైతే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆమె అన్నారు.

వినాయక మండపాల నిర్వాహకులకి

పోలీసుల అవగాహనా కార్యక్రమం

రేణిగుంట సెప్టెంబర్ :3(రిపబ్లిక్ న్యూస్)



వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. రేణిగుంట ఫంక్షన్ హాల్ లో వినాయక చవితి మండపాల నిర్వాహకులకు డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల అనుమతుల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మండపం కమిటీ సభ్యుల వివరాలు నిమజ్జనం తేదీ, సమయం, తదితర వివరాలు నమోదు చేయాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న మండపాలకు క్యూఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తామని తెలిపారు. మండపాల వద్ద డీజే లు అసభ్యకర ప్రదర్శనలకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉత్సవ కమిటీ నిర్వాహకులే బాధ్యత వహించాలని తెలిపారు. వినాయక చవితిని ప్రజలు అందరూ సంతోషంగా, శాంతియుతంగా జరుపుకోవాలని సిఐ జయచంద్ర కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఐ శ్రీనివాసులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చిచ్చరపుడుగు

అంతర్జాతీయ రికార్డు

1,152 మీటర్ల రోడ్ స్కేటింగ్‌తో సాకే ధీరజ్ సత్తా

ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందజేత





అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):
రెండేళ్ల ఎనిమిది నెలల చిచ్చరపుడుగు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాడు.అనంతపురం నగరానికి చెందిన చిన్నారి సాకే ధీరజ్ అరుదైన ఘనత సాధించి జిల్లా ఖ్యాతిని చాటాడు. క్వాడ్ స్కేట్స్‌పై రోడ్డుపై నిరంతరాయంగా 1,152 మీటర్ల దూరాన్ని 11 నిమిషాల 50 సెకన్లలో పూర్తి చేసి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడు. ఈ ప్రతిభకు గుర్తింపుగా " సూపర్ టాలెంటెడ్ కిడ్ ", " వన్ ఇన్ ఏ మిలియన్ " బిరుదులతో కూడిన అధికారిక రికార్డు పురస్కారం లభించింది.ఈ సందర్భంగా ధీరజ్ తన తల్లిదండ్రులతో కలిసి అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశాడు. చిన్నారి ప్రతిభను అభినందించిన కలెక్టర్ ధీరజ్‌కు మెడల్ తొడిగి, అధికారిక సర్టిఫికెట్‌ను అందజేసి ఘనంగా సత్కరించారు. ఇంత చిన్న వయసులోనే రోడ్ స్కేటింగ్‌లో ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ రికార్డు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు.
అందులో భాగంగా 11 నిమిషాల 50 సెకన్లలో 1,152 మీటర్లు కేవలం 2 సంవత్సరాల 8 నెలల వయసున్న ధీరజ్ క్వాడ్ స్కేట్స్ సహాయంతో రోడ్డుపై ఏకధాటిగా 1,152 మీటర్ల దూరాన్ని పూర్తి చేశాడు. 11 నిమిషాల 50 సెకన్ల పాటు స్కేటింగ్ చేస్తూ చూపిన పట్టుదల, ఏకాగ్రత, సమన్వయాన్ని గుర్తించిన ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కమిటీ అతని పేరును అధికారిక రికార్డుల జాబితాలో నమోదు చేసింది. ధీరజ్ భవిష్యత్తులో మరింతగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆనంద్ ఆకాంక్షించారు. చిన్నారి ప్రతిభను ప్రోత్సహిస్తున్న ఆక్రా రోలర్ స్కేటింగ్ అకాడమీ కోచ్ అంజి, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను అభినందించారు.

చెరువులో పశుగ్రాస సాగుకు శ్రీకారం





గుత్తి సంక్షేమం, సెప్టెంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో పశువులకు మేత కొరత లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గుత్తి మండలం శ్రీపురం (కొజ్జేపల్లి) గ్రామ చెరువులో పశుగ్రాస సాగుకు శ్రీకారం చుట్టారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా పశుసంవర్ధక అధికారి ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.ఇటీవల కురిసిన స్వల్ప వర్షాలతో చెరువులో ఏర్పడిన తేమను సద్వినియోగం చేసుకుని 25 ఎకరాల్లో పశుగ్రాస సాగు చేపట్టారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 297 ఎకరాల్లో పశుగ్రాస సాగుకు అనుమతులు ఇవ్వగా, ఇప్పటికే 249 ఎకరాల్లో విత్తనాలు చల్లడం పూర్తయిందన్నారు. మిగిలిన విస్తీర్ణంలోనూ త్వరలో సాగు పూర్తి చేస్తామని తెలిపారు.ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (పి ఎమ్ డి ఎస్) విధానంలో ఘనజీవామృతం, బీజామృతంతో విత్తనాలను శుద్ధి చేసి సాగు చేస్తే స్వల్ప వర్షానికే మొలకెత్తి, భూమిలోని తేమతో పంట అభివృద్ధి చెందుతుందని చెప్పారు. పశువులకు అవసరమైన మేతను ముందుగానే సమకూర్చుకునేందుకు ఈ విధానం ఉపయోగపడు తుందన్నారు.

ఆర్డీటీ సంస్థ రూ.3,000 చొప్పున ఆర్థిక సహాయం
జిల్లా పశుసంవర్ధక అధికారి ప్రేమ్‌చంద్ మాట్లాడుతూ పశుగ్రాస సాగు, దున్నేందుకు ఆర్డీటీ సంస్థ ఎకరానికి రూ.3,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. శాఖ తరఫున ప్రతి ఎకరానికి రూ.1,840 విలువైన 20 కిలోల ఉచిత విత్తనాలను అందిస్తున్నట్లు తెలిపారు. శ్రీపురం చెరువులో పండే పశుగ్రాసంతో సుమారు 200 పశువులకు ఆరు నెలల పాటు మేత అందించవచ్చన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డీడీ రమేష్‌రెడ్డి, తహసీల్దార్, వ్యవసాయ అధికారి మహమ్మద్ ముస్తాఫ్‌ఖాన్, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, మాజీ సర్పంచ్‌లు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

కూతురి రాజకీయ భవితవ్యం కోసమే!

సెప్టెంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)

నేడు రాష్ట్ర రాజకీయాలు కొండా ఫ్యామిలీ చుట్టూ తిరుగుతున్నాయి. ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారో.. అధిష్టానం ఎటువైపుగా అడుగులు వేస్తుందో అని ఉత్కంటగా ఎదురు చూస్తున్నారు. కానీ కొండా దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బీసీ వర్గాల్లోని బలం, ప్రజా మద్దతును ఉపయోగించి కూతురికి స్వతంత్ర రాజకీయ వేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది. కొత్త వేదిక ద్వారా ఆమెకు అవకాశం కల్పించాలనే ఆలోచన ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. బీసీల ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం అజెండాగా కొత్త రాజకీయ శక్తిని నిర్మించే ప్రయత్నం కూడా ఈ కోణంలోనే చూడవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొండా సురేఖ రాజీనామా వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. కొండా సురేఖ మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలని, లేదంటే పార్టీ నుండి బర్తరఫ్ చేస్తామని పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేయటంతో కొండా కపుల్ రాజకీయ భవితవ్యం గందరగోళంలో పడింది. కూతురు చేసిన వ్యాఖ్యలు కొండా సురేఖ రాజకీయ జీవితాన్ని మార్చేస్తుంది అన్న చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది. చాలా కాలంగా కొండా కపుల్ తమ కుమార్తె పొలిటికల్ ఎంట్రీ కోసం ప్రయత్నం చేస్తున్నారు. గతంలోనూ బీఆర్ఎస్ లో ఉన్న సమయంలో కూడా కొండా సుస్మితకు టికెట్ కావాలని అధిష్టానం మీద ఒత్తిడి తెచ్చారు. కొండా సుస్మిత తన తల్లిదండ్రుల రాజకీయ వారసత్వాన్ని కొనసాగించాలనే



ఆలోచనతో పరకాల నియోజకవర్గంపై గంపెడు ఆశలు పెట్టుకుంది. అయితే ఇటీవల సీఎం రేవంత్ పరకాలలో మళ్ళీ టికెట్ రేవూరి ప్రకాష్ రెడ్డికే అని ప్రకటన చేయటంతో సుస్మిత ఆశలమీద నీళ్ళు చల్లినట్టు అయ్యింది. దీంతో పొలిటికల్ ఫ్యూచర్ పైన ఆందోళనలో ఉన్న కొండా సుస్మిత సీఎం రేవంత్ రెడ్డిని తీవ్రస్థాయిలో టార్గెట్ చేశారు. సీఎంపై సుస్మిత చేసిన విమర్శలు పార్టీలో తీవ్ర అలజడి సృష్టించాయి. దీనితో కొండా సురేఖపై షోకాజ్ నోటీసు, పదవి నుంచి తొలగించాలనే డిమాండ్లు వచ్చాయి. అయితే కొండా దంపతులు తమ కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తాము బాధ్యులు కాదని, ఆమె స్వతంత్ర వ్యక్తి అని స్పష్టం చేశారు. వారు కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కానీ కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించలేదు. ఒకవేళ అదే చేస్తే కూతురికి రాజకీయంగా అనవసరపు ఇబ్బంది వస్తుందని, కూతురి కోసం పోరాటమే చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. కొండా దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బీసీ వర్గాల్లోని బలం, ప్రజా మద్దతును ఉపయోగించి కూతురికి స్వతంత్ర రాజకీయ వేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది. కొత్త వేదిక ద్వారా ఆమెకు అవకాశం కల్పించాలనే ఆలోచన ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. బీసీల ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం అజెండాగా కొత్త రాజకీయ శక్తిని నిర్మించే ప్రయత్నం కూడా ఈ కోణంలోనే చూడవచ్చు. తల్లిదండ్రులు తమ బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం తమ పదవి, పార్టీలోని స్థానం, దశాబ్దాలుగా నిర్మించుకున్న రాజకీయ జీవితాన్ని రిస్క్ చేయటం మామూలు విషయం కాదు. కానీ కొండా దంపతులు ఈ రిస్క్ చేశారు. ఏదేమైనా ఎదో ఒక రచ్చతో నిత్యం ప్రజల మధ్యన హాట్ టాపిక్ గా నిలుస్తూ కొత్త రకం ప్రచారానికి తెర తీస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఊపందుకుంటున్నాయి. మంత్రివర్గం నుండి కొండా సురేఖకు ఉద్వాసన పలుకుతున్న క్రమంలో కొండా దంపతుల రాజకీయ భవితవ్యంపైన చర్చ జరుగుతోంది. మొదట నుండి వివాదాస్పదులే అయినప్పటికీ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బలమైన కేడర్, వరంగల్ లో బలమైన పట్టు, ఉన్న మంత్రి కొండా సురేఖ, కొండా మురళీ దంపతులు నూతన రాజకీయ శక్తిగా ఆవిర్భవించేందుకు సమాయత్తమవుతున్నారనే వార్తలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్నాయి. బీసీ వర్గాల హక్కులు, ఆత్మగౌరవమే ప్రధాన అజెండాగా వారు ఈ నిర్ణయం తీసుకోబోతున్నారని వారి అనుచరులు, శ్రేయోభిలాషులు చెబుతున్నారు. రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీ సామాజిక వర్గాల ఆత్మగౌరవ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా వారు వ్యూహ రచన చేస్తున్నారని సమాచారం. 40 ఏళ్ల రాజకీయ అనుభవం, పుష్కలమైన ప్రజా మద్దతు, అంగబలం, ఆర్థిక బలం తమకు అనుకూలంగా ఉన్నాయని కొండా దంపతులు భావిస్తున్నారు.ప్రస్తుతం బీసీ మేధావులు, శ్రేయోభిలాషులు, మద్దతుదారులతో విస్తృత స్థాయిలో సమాలోచనలు కొనసాగుతున్నాయి. కొండా దంపతుల నిర్ణయం బీసీల ఏకీకరణకు ఇది మంచి అవకాశం అని వారి మద్దతుదారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో మెజారిటీ జనాభా ఉన్న బీసీ వర్గాలను ఒకే వేదికపైకి తెచ్చి, వారికి తగిన రాజకీయ ప్రాధాన్యం కల్పించేందుకు ఈ చర్య దోహదపడుతుందని అంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలలో టికెట్లు దక్కక నిరాశలో ఉన్న సమర్థులైన నాయకులకు అవకాశం కల్పించి, వారిని గెలిపించుకునే వ్యూహంతో ముందుకు వెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం. కోదండరామ్, కవిత, తీన్మార్ మల్లన్న వంటి నాయకులు స్వంత వేదికల ద్వారా గుర్తింపు పొందినట్లే, దశాబ్దాలుగా ప్రజాదరణ ఉన్న తాము కూడా స్వతంత్రంగా ముందుకు రావాలనే ఆలోచన కొండా దంపతుల్లో ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. ప్రకటన అనంతరం నేరుగా ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరి కొండా దంపతులు కొత్త రాజకీయ పార్టీ పెడితే వారి వెంట నడిచేవారు ఎందరు? వారు ఈ ప్రయత్నంలో సక్సెస్ అవుతారా అన్న చర్చ కూడా సాగుతుంది. అయితే, దీనిపై కొండా కుటుంబం నుండి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు.

ధర్మానికి దారి చూపిన దివ్య సందేశం

సెప్టెంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)

భారతీయ సంస్కృతిలో శ్రీకృష్ణ జన్మాష్టమికి ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారంగా భావించే శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్ర దినాన్ని భక్తులు కృష్ణాష్టమిగా జరుపుకుంటారు. శ్రావణ బహుళ అష్టమి రోజున, రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణుడు మథురలో దేవకీవసుదేవులకు జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి.

కంసుని అరాచక పాలనతో ప్రజలు బాధపడుతున్న సమయంలో ధర్మాన్ని రక్షించేందుకు, దుష్టశక్తులను సంహరించేందుకు శ్రీకృష్ణుడు అవతరించాడు. జన్మించిన వెంటనే వసుదేవుడు బాలకృష్ణుడిని యమునా నది దాటి గోకులంలోని నందయశోదల ఇంటికి చేర్చాడు. అక్కడ పెరిగిన బాలకృష్ణుడు తన చిలిపి చేష్టలు, వెన్న దొంగతనాలు, గోపికలతో ఆటపాటలతో అందరి మనసులను గెలుచుకున్నాడు.

శ్రీకృష్ణుడి జీవితం కేవలం అద్భుతాలు, లీలల సమాహారం మాత్రమే కాదు. ప్రతి దశలోనూ మానవాళికి ఒక గొప్ప సందేశాన్ని అందించింది. గోవర్ధనగిరిని ఎత్తి ప్రజలను రక్షించడం ద్వారా ప్రకృతిని గౌరవించాల్సిన అవసరాన్ని తెలియజేశాడు. కాళీయ మర్దనం ద్వారా చెడుపై మంచి సాధించే విజయాన్ని చాటిచెప్పాడు. స్నేహానికి ప్రతీకగా కుచేలుడితో ఆయన అనుబంధం చిరస్థాయిగా నిలిచింది.మహాభారత యుద్ధ సమయంలో అర్జునుడికి



శ్రీకృష్ణుడు చేసిన గీతోపదేశం ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచింది. “ఫలితాన్ని ఆశించకుండా కర్తవ్యాన్ని నిర్వర్తించాలి” అనే కర్మయోగ సందేశం నేటికీ ప్రతి మనిషి జీవితానికి అన్వయించదగినది. పరిస్థితులు ఎంత క్లిష్టంగా ఉన్నా ధర్మాన్ని విడిచిపెట్టకూడదని, సత్యం కోసం నిలబడాలని భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు బోధించాడు.

కృష్ణాష్టమి రోజున దేశవ్యాప్తంగా ఆలయాలు ప్రత్యేకంగా అలంకరించబడతాయి. భక్తులు ఉపవాసాలు పాటిస్తూ శ్రీకృష్ణునికి పూజలు చేస్తారు. చిన్నారులను బాలకృష్ణుడు, రాధ వేషధారణల్లో అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఇళ్ల ముందు చిన్న చిన్న కృష్ణపాదాలను వేసి, బాలగోపాలుడు తమ ఇంటికి వస్తున్నాడనే భావనతో భక్తులు ఆనందంగా పండుగను జరుపుకుంటారు. ఉట్టి కొట్టడం వంటి సంప్రదాయ కార్యక్రమాలు కూడా కృష్ణాష్టమి వేడుకల్లో ప్రత్యేకతను సంతరించుకుంటాయి.

శ్రీకృష్ణుడి జీవితాన్ని మనం పరిశీలిస్తే ప్రేమ, స్నేహం, ధైర్యం, వివేకం, ధర్మం, కర్తవ్యనిష్ఠ వంటి ఎన్నో విలువలు కనిపిస్తాయి. అందుకే కృష్ణాష్టమి అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు; మన జీవితాన్ని సన్మార్గంలో నడిపించే విలువలను గుర్తుచేసుకునే పవిత్ర సందర్భం.

ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని బోధనలను ఆచరిస్తూ, ప్రేమతో జీవిస్తూ, ధర్మం వైపు అడుగులు వేయడమే ఆయనకు మనం అందించే నిజమైన భక్తి.

“యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారతఽ
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే.”

హైదరాబాద్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం..

‘గంజా క్వీన్‘ నీతూ బాయిపై ఈడీ రైడ్స్

సెప్టెంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)



గంజాయి అక్రమ రవాణా కేసుల్లో కీలక నిందితురాలిగా ఉన్న నీతూ బాయి అలియాస్ ‘గంజా క్వీన్’కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లోని 9 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. నీతూ బాయి, ఆమె అనుచరులతో సంబంధం ఉన్న నివాసాలు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ దాడులు నగరంలో కలకలం రేపాయి.తెలంగాణ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం ‘ఈగల్’ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్), ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ గతంలో నీతూ బాయి, ఆమె ముఠాపై నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ ఈ మనీలాండరింగ్ విచారణను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ‘నశా ముక్త్ భారత్’ ప్రచారంలో భాగంగా మాదకద్రవ్యాల కేసులపై కేంద్ర ఏజెన్సీలు తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే ఈ సోదాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ శాఖ నమోదు చేసిన పలు కేసుల్లో నీతూ బాయి పరారీలో ఉన్నట్టు రికార్డులు చెబుతున్నాయి.ఈగల్ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్‌ఏ) కింద కేసు నమోదు చేసిన ఈడీ, గంజాయి అమ్మకాల ద్వారా వచ్చిన అక్రమ ఆదాయం, దానిని ఎలా మళ్లించారనే దానిపై దృష్టి సారించింది. ముఖ్యంగా ఈ అక్రమ వ్యాపారం ద్వారా సంపాదించిన కోట్లాది రూపాయలను హవాలా మార్గాల్లో తరలించినట్లు ఈడీ బలంగా అనుమానిస్తోంది. గంజాయి అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బుతో అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై ఈడీ లోతుగా దర్యాప్తు చేస్తోంది.ఈ సోదాల్లో భాగంగా అక్రమ ఆర్జనలకు సంబంధించిన ఆధారాలు, ఆస్తి పత్రాలు, బ్యాంకు ఖాతాలు, ఇతర రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. గంజాయి వ్యాపారం ద్వారా వచ్చిన డబ్బును కుటుంబ సభ్యులు లేదా బినామీల పేర్లతో స్థిరాస్తులు, ఇతర ఆస్తులలో పెట్టుబడిగా పెట్టారా అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నారు.నానక్‌రామ్‌గూడలోని లోథా బస్తీలో ఉన్న నీతూ బాయి నివాసం, గంజాయి రిటైల్ అమ్మకాలకు అడ్డాగా మారిందని అధికారులు అనుమానిస్తున్నారు. ఆమె భర్త మున్నా సింగ్, కుమారులు గౌతమ్, గోవింద్, కుమార్తె ఈ వ్యాపారంలో పాలుపంచుకుంటూ గంజాయి ప్యాకింగ్, అమ్మకాలలో సహాయం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఈగల్ అధికారులు జరిపిన దాడుల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో సహా పలువురు బానిసలు ఆమె ఇంటి నుంచి గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించారు.అయితే, పలు కేసుల్లో నిందితురాలిగా ఉన్నప్పటికీ నీతూ బాయి అధికారులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతోంది. 2024లో సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) ఆమె నివాసంపై దాడి చేసి 20 కిలోల గంజాయి, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకుంది. సోదాలు ముగిసిన తర్వాత ఈ దర్యాప్తునకు సంబంధించిన పూర్తి వివరాలను ఈడీ వెల్లడించే అవకాశం ఉంది.

డబ్ల్యూఎంఓ సంచలన హెచ్చరిక..
భారత్‌కు మరో వాతావరణ ముప్పు
100 శాతం కొనసాగింపు అవకాశముందని డబ్ల్యూఎంఓ అంచనా
2026 చివరికి తీవ్ర స్థాయికి చేరే అవకాశం
పసిఫిక్ సముద్రంలో అసాధారణ వేడి
భారత్‌లో ఇప్పటికే 16 శాతం వర్షపాతం లోటు
దేశంలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం
వ్యవసాయం, నీటి వనరులపై ఒత్తిడి ముప్పు

2027 వరకు ఎల్‌నినో..

సెప్టెంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)


వాతావరణ మార్పులపై ‘ప్రపంచ వాతావరణ సంస్థ’ (డబ్ల్యూఎంఓ) కీలక హెచ్చరిక చేసింది. పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో ప్రభావం వేగంగా బలపడుతోందని తెలిపింది. ఈ ఏడాది చివరి నాటికి ఇది చాలా తీవ్ర స్థాయికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది. అంతేకాదు.. ఎల్‌నినో ప్రభావం 2027 ఫిబ్రవరి వరకు కొనసాగేందుకు 100 శాతం అవకాశం ఉందని తాజా అంచనాలో వెల్లడించింది.

సెప్టెంబర్ 3న విడుదల చేసిన తాజా నివేదికలో డబ్ల్యూఎంవో ఇంతటి అధిక స్థాయి విశ్వాసంతో ఎల్‌నినో కొనసాగింపుపై అంచనా వేయడం ఇదే తొలిసారి. పసిఫిక్ సముద్ర ఉపరితలంతో పాటు లోతైన జలాల్లోనూ అసాధారణంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవి ఎల్‌నినో మరింత బలపడేందుకు అనుకూల పరిస్థితులను సృష్టిస్తున్నాయి.

పసిఫిక్‌లో అసాధారణ వేడి

ఎల్‌నినో అనేది మధ్య, తూర్పు ఉష్ణమండల పసిఫిక్ ప్రాంతంలో సముద్ర జలాలు సాధారణం కంటే ఎక్కువగా వేడెక్కే సహజ వాతావరణ ప్రక్రియ. దీని ప్రభావం పసిఫిక్ ప్రాంతానికే పరిమితం కాదు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో వర్షపాతం, ఉష్ణోగ్రతల తీరును మార్చగలదు.

ఎల్‌నినోను పర్యవేక్షించే కీలక ప్రాంతమైన నినో 3.4లో మే నుంచి జులై 2026 వరకు సముద్ర ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1.5 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉన్నాయి. జులైలో ఈ తేడా 2 డిగ్రీలకు చేరింది. జులై చివరి నుంచి ఆగస్టు మధ్య వరకు వారపు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2.2 నుంచి 2.6 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదయ్యాయి.



సముద్రం అడుగుభాగంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. జులై, ఆగస్టు ప్రారంభంలో కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే 8 డిగ్రీల సెల్సియస్ వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో 2026 చివరి నాటికి ఎల్‌నినో చాలా బలమైన స్థాయికి చేరుకోవచ్చని డబ్ల్యూఎంఓ అంచనా వేస్తోంది.

భారత్‌పై ఎలాంటి ప్రభావం?

ఎల్‌నినో ప్రభావం అన్ని దేశాల్లో ఒకేలా ఉండదు. అయితే భారత్‌కు ఇది కీలకమైన వాతావరణ సంకేతం. సాధారణంగా ఎల్‌నినో బలపడిన సంవత్సరాల్లో నైరుతి రుతుపవనాలు బలహీనపడే అవకాశం ఉంటుంది. ఫలితంగా వర్షపాతం తగ్గే పరిస్థితులు ఏర్పడొచ్చు.

భారత్‌లో 2026 నైరుతి రుతుపవనాలపై భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ఇప్పటికే ఆందోళనకర అంచనా ఇచ్చింది. మేలో విడుదల చేసిన అంచనాలో సీజన్ మొత్తం వర్షపాతం దీర్ఘకాల సగటులో 90 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం 60 శాతంగా అంచనా వేసింది.

ఆ అంచనాలకు అనుగుణంగానే ఆగస్టు ముగిసే నాటికి దేశంలో వర్షపాతం 16 శాతం లోటుగా నమోదైంది.

వేడి, కరవు.. కొన్ని చోట్ల భారీ వర్షాలు!

ఎల్‌నినో బలపడటంతో ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో తీవ్రమైన వేడి, కరవు, వరదల ముప్పు పెరగొచ్చని డబ్ల్యూఎంఓ హెచ్చరిస్తోంది. సెప్టెంబర్–నవంబర్ మధ్య దాదాపు అన్ని భూభాగాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అయితే వర్షపాతం మాత్రం ప్రాంతాన్ని బట్టి మారుతుందని తెలిపింది.

భారత్‌పై ఎల్‌నినో ప్రభావాన్ని ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐఓడీ) కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఈ సమయంలో పాజిటివ్ ఐఓడీ ఏర్పడే అవకాశం ఉందని అంచనా. దీంతో ఎల్‌నినో వల్ల భారత్‌లో సాధారణంగా కనిపించే ప్రభావాల్లో కొంత మార్పు రావొచ్చని నిపుణులు చెబుతున్నారు.

వ్యవసాయం నుంచి నీటి వనరుల వరకు..

ఎల్‌నినో 2027 ప్రారంభం వరకు కొనసాగితే దాని ప్రభావం ఒక్క సీజన్‌కే పరిమితం కాకపోవచ్చు. వ్యవసాయం, ఆరోగ్యం, విద్యుత్, నీటి వనరుల వంటి వాతావరణంపై ఆధారపడే రంగాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది.

అందుకే ప్రభుత్వాలు, వాతావరణ సంస్థలు ముందస్తు హెచ్చరికలు, విపత్తు సన్నద్ధత చర్యలను మరింత బలోపేతం చేయాలని డబ్ల్యూఎంఓ సూచిస్తోంది.

జగిత్యాల జిల్లాలో పోలీసు యాక్ట్ ఉందని పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా బైక్ రాలి అనుమతి ఇవ్వలేదు కానీ ఈరోజు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఎలా అనుమతి ఉంది అని ప్రశ్నించిన జనసేన నాయకులు



రాయికల్ మండలం సెప్టెంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)

పోలీస్ శాఖ జగిత్యాల జిల్లాలో పోలీస్ యాక్ట్ ఉందని పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మొన్న కొండగట్టులో పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా బైక్ ర్యాలీ చేద్దామనుకుంటే పోలీస్ యాక్టివ్ ఉందని పర్మిషన్ ఇవ్వలేదు కానీ ఈరోజు ఎక్కడ చూసినా బిఆర్ఎస్ వాళ్లు కాంగ్రెస్ వాళ్లు ధర్నాలు రాస్తారోకోలు బైక్ ర్యాలీలు చేస్తున్నారు అని పోలీస్ శాఖ ను ప్రశ్నిస్తున్న జనసేన నాయకులు మరి వీరి గురించి ఎవరు పర్మిషన్ ఇచ్చారు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉన్న పోలీస్ యాక్ట్ ఈరోజు పని చేస్తా లేదా? దీన్ని ఎవరు ప్రశ్నించాలి ,ఎవరు సమాధానం చెప్తారు! ఆరోజు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగొద్దని చెప్పిన వాళ్ళు ఈరోజు ధర్నాలు రాస్తారోకోలు చేస్తే ప్రజలకు ఇబ్బంది కలగడం లేదా. ఒక్క పవన్ కళ్యాణ్ గారి ప్రోగ్రామ్స్ కే ఆటంకం కలిగించే విధంగా పోలీస్ యాక్టివ్ లు 144 సెక్షన్లు తీసుకొస్తారా మరి ఈరోజు పోలీసు వ్యవస్థ ఏం చేస్తున్నట్టు?

రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా రాయికల్ వాసి



రాయికల్ మండలం సెప్టెంబర్,03(రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన డాక్టర్ పడాల తిరుపతి రాష్ట్రస్థాయిలో ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికైనారు ఈ నెల 5న జరిగే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంచే పురస్కారం పొందనున్నారు శాతవాహన యూనివర్సిటీలో వృక్షశాస్త్ర విభాగ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ పడాల తిరుపతి ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపిక కావడం పట్ల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సేవా విభాగం కన్వీనర్ చెరుకు మహేశ్వర శర్మ,టి ఆర్ టియఫ్ రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్ రాయికల్ మండలం విద్యాధికారి యస్.రాఘవులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొల్లూరి రాజేందర్,ఎద్దండి రమేష్ పుర ప్రముఖులు తదితరులు అభినందనలు తెలిపారు.




రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

రాయికల్ మండలం సెప్టెంబర్,03(రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో హాజరై అందరినీ ఆకట్టుకున్నారు.కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులకు శ్రీకృష్ణుడి చిత్రపటం గీయడం మరియు "కృష్ణుడి బోధనలు విద్యార్థి జీవితంలో వాటి ప్రాముఖ్యత" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం ఉట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగిందిశ్రీకృష్ణుడి బోధనల్లోని కర్తవ్యనిష్ఠ, ధైర్యం, ఏకాగ్రత, నిజాయితీ వంటి విలువలను విద్యార్థులు తమ జీవితంలో ఆచరించాలని ఉపాధ్యాయులు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించే విధంగా ఈ వేడుకలు ఎంతో ఆనందోత్సాహాలతో జరిగాయి.



వృద్ధ వయస్సులో తల్లిదండ్రులను పిల్లలు ప్రేమగా చూసుకోవాలి :డాక్టర్. శంకర్ శర్మ

కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)





ప్రస్తుత పరిస్థితుల్లో వృద్ధాశ్రమ నిర్వహన భారంగా మారిందని డాక్టర్. శంకర్ శర్మ అన్నారు. కర్నూలు సమీపంలోని ప్రజా నగర్ ఎదురుగా ఉన్నకాధంబరి టౌన్ షిప్ లో సేద వృద్ధాశ్రమానికి కెంట్ ప్యూరిటీ వాటర్ ఫిల్టర్ ను డాక్టర్. శంకర్ శర్మ అందించారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ వృద్దులకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. అమెరికాలో స్థిర పడిన మధుసుధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇరవై సంవత్సరాలుగా సేద వృద్ధాశ్రమం నిర్వహించడం హర్షిందగ్గ విషయం అన్నారు. వృద్ధాశ్రమంలో వృద్దులకు ఆరోగ్యం కోసం వాటల్ ఫిల్టర్ తన వంతు సహయంగా ఇచ్చానన్నారు. కలుషిత నీరు త్రాగడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయని అందువల్ల ప్యూరిఫై వాటల్ ఫిల్టర్ ఇచ్చానన్నారు. ప్రస్తుతం ఎల్ నీనో ప్రభావం మరియు ఇతర దేశాల్లో యుద్ధ వాతావరణం ఏర్పడినందున నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని దీంతో వృద్ధాశ్రమాల నిర్వహన కష్టంగా మారిందన్నారు. సేద వృద్ధాశ్రమానికి తనవంతు సహయంగా ఎల్లప్పుడు ఉంటుందన్నారు. దాతలు ముందుకు వచ్చి వారికి తోచినంత సహయం వృద్ధాశ్రమాలకు అందించాలని సూచించారు. తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపడం సరికాదని చివరి దశలో వారిని ప్రేమగా చూసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సేద వృద్ధాశ్రమం నిర్వహాకులు దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

రాయికల్ విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

రాయికల్ మండలం సెప్టెంబర్,03(రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

విద్యార్థినీవిద్యార్థులు అందరూ గోపిక ,కృష్ణ వేషధారణ లో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు.చిన్ని కృష్ణులు ఉట్టి కొట్టే సమయంలో తోటి విద్యార్థినీవిద్యార్థులందరు ఎంతో ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూమనం కృష్ణాష్టమి పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నాము. హిందువులకు ఇది అత్యంత పవిత్రమైన పండుగ. ద్వాపర యుగంలో కంసుడి చెరసాలలో దేవకీ, వసుదేవులకు శ్రీకృష్ణుడు జన్మించాడు. లోకంలో అధర్మాన్ని నశింపజేసి, ధర్మాన్ని రక్షించడానికి ఆయన అవతరించాడు.కృష్ణుడు చిన్నప్పుడు రేపల్లెలో నందుడు, యశోదల వద్ద పెరిగాడు. బాల్యంలో కృష్ణుడు చేసిన అల్లరి పనులు, లీలలు అందరినీ ఆకట్టుకుంటాయి.



ఆయనకు వెన్న అంటే ఎంతో ఇష్టం. అందుకే ఆయనను 'నవనీత చోరుడు' అని పిలుస్తారు.ఈ పండుగ రోజున ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని, పూలతో అలంకరిస్తారు. శ్రీకృష్ణుడి పాదాల గుర్తులను గుమ్మం నుండి పూజా గది వరకు వేస్తారు. కృష్ణుడికి ఇష్టమైన వెన్న, అటుకులు, పండ్లు, పిండివంటలను నైవేద్యంగా సమర్పిస్తారు.పాఠశాలల్లో మరియు వీధుల్లో 'ఉట్టి కొట్టడం' (దహి హండి) పోటీలను ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తారు. పిల్లలు కృష్ణుడిలా, రాధలా దుస్తులు ధరించి



అలరిస్తారు. భగవద్గీత ద్వారా కృష్ణుడు మానవాళికి గొప్ప జీవన సందేశాన్ని ఇచ్చాడు. ఈ పండుగ మనకు సంతోషాన్ని, ఐక్యతను ఇస్తుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, రజిత, సంజన, ఇందుజ, మంజుల, స్రవంతి, కవిత ,సాయి హర్ష, దీపిక,శివాని, సౌజన్య ,కళ్యాణి,మాలతి,అహల్య,గాయత్రి,గీత రాణి, ప్రవళిక,కావ్య,ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరులో వైభవంగా 'పవన్ సీడ్స్' నూతన దుకాణ ప్రారంభోత్సవం

రైతన్నలకు నాణ్యమైన విత్తనాలందిస్తూ మరింత పురోగమించాలి

ఆంధ్రప్రదేశ్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుజ్జుల గౌరీశ్వర నాయుడు

కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)





పట్టణంలోని ప్రముఖ విత్తన వ్యాపార సంస్థ 'పవన్ సీడ్స్' నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం గురువారం రోజున అంగరంగ వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగినది. సంస్థ యజమాని సగినెల అచ్చన్న నూతన దుకాణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శుభసందర్భానికి అతిథిగా ఆంధ్రప్రదేశ్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (నంద్యాల జిల్లా) గుజ్జుల గౌరీశ్వర నాయుడు హాజరై, యజమాని సగినెల అచ్చన్నకు పూలబోకే, శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అనంతరం స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ "రైతులకు నమ్మకమైన, నాణ్యమైన విత్తనాలను అందించడమే వ్యాపార సంస్థల ముఖ్య ధ్యేయం కావాలి. పవన్ సీడ్స్ యజమాని అచ్చన్న గత కొంతకాలంగా రైతులకు ఎంతో నమ్మకమైన సేవలు అందిస్తున్నారు. నూతన ప్రాంగణంలోకి మారిన ఈ సందర్భంగా పవన్ సీడ్స్ మరింత అభివృద్ధి చెంది, రైతన్నల ఆదరాభిమానాలు పొందుతూ వ్యాపారంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి పురుగు మందుల వ్యాపారి మూల రాజశేఖర రెడ్డి, నందికొట్కూరు టౌన్ డీలర్ ఉమ్మామన్య మోహన్ బాబుతో పాటు పలువురు స్థానిక డీలర్లు, వ్యాపార ప్రముఖులు, నాయకులు మరియు మిత్రులు పాల్గొని సగినెల అచ్చన్నకు ప్రత్యేక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

పాములపాడు శ్రీ వివేకానంద విద్యా విహార్

హైస్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

:-ఆర్ఎస్ఆర్.గోపాల్ (కరస్పాండెంట్)

పాములపాడు సెప్టెంబర్ 3 రిపబ్లిక్ న్యూస్:-శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని పాములపాడులోని, శ్రీ వివేకానంద హైస్కూల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు చిన్నికృష్ణుడు, రాధాదేవి వేషధారణల్లో ముస్తాబై తమ అద్భుతమైన అభినయంతో అందరినీ ఆకట్టుకున్నారు.

శ్రీకృష్ణుడి బాల్య లీలలను ప్రతిబింబించేలా విద్యార్థులు ధరించిన సంప్రదాయ వేషధారణలు, అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నికృష్ణులుగా ముస్తాబైన విద్యార్థులు వేణువు, నెమలి పింఛం, కిరీటం వంటి అలంకరణలతో ఎంతో అందంగా కనిపించారు. రాధాకృష్ణుల వేషధారణలో విద్యార్థులు ప్రదర్శించిన అభినయం కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చింది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ఎంతో శ్రద్ధగా సిద్ధం చేశారు. వేషధారణ, అలంకరణ, అభినయం తదితర అంశాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు



ప్రత్యేకంగా మార్గనిర్దేశం చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణం చిన్నికృష్ణుల సందడితో, భక్తి భావంతో కళకళలాడింది.ఈ సందర్భంగా శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్.గోపాల్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు, వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, కళాత్మక ప్రతిభను పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

విద్యార్థుల అద్భుతమైన వేషధారణలు, అభినయం, ఉత్సాహభరితమైన ప్రదర్శనలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బందిని విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీకృష్ణాష్టమి వేడుకలు పాఠశాలలో ఆధ్యాత్మికతతో పాటు ఆనందోత్సాహాలను నింపాయి.

ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్, శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ కల్చరల్ ఇంచార్జ్ షాజహాన్, పాఠశాల డైరెక్టర్ దేవిక, అడ్మినిస్ట్రేటర్ బాలకృష్ణమ్మ, సాంస్కృతిక విభాగం ఉపాధ్యాయులు మల్లిక, గాయత్రి, మైత్రి, ప్రియ, అకడమిక్ ఉపాధ్యాయులు సురేంద్ర, జయలక్ష్మి, స్రవంతి, శంకరి భాయి, శ్రీలక్ష్మి, రాణి, పుష్ప, చంద్రకళ, భాను, దీపిక, హబీబుల్లా, తిరుమలేష్, కలీమున్నీసా, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్యకర్త కష్టం.. జనసేన కుటుంబం కష్టం!

ఆపదలో అండగా నిలవడమే నిజమైన జనసైనికత్వం



రాయికల్ మండలం సెప్టెంబర్ 03(రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంకు చెందిన చౌహన్ శ్రీనివాస్ జనసేన పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్త కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు బెక్కం జనార్ధన్ ఆర్థిక సహాయం అందించారు.అనంతరం ఆసుపత్రి వైద్యులను సంప్రదించి, కార్యకర్త కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. అవసరమైన వైద్య సలహాలు, సూచనలు అందిస్తూ కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా బెక్కం జనార్ధన్ మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త కుటుంబం జనసేన కుటుంబమేనని, ఆపద సమయంలో వారికి అండగా నిలవడం ప్రతి జనసైనికుడి బాధ్యత అని అన్నారు. కార్యకర్తకు కష్టం వస్తే జనసేన కుటుంబం మొత్తం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చింతల రమేష్, గట్ల శేఖర్, జైపాల్ రెడ్డి, కుంటల రవి తదితరులు పాల్గొన్నారు

ఓర్వకల్లు మండల గ్రామసభల్లో ఓటర్ల జాబితాల పరిశీలన

ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ ఓటర్ల జాబితాలపై ప్రజల సమక్షంలో వివరాల వెల్లడి

ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)



కర్నూలు జిల్లాఓర్వకల్లు: మండలంలోని పలు గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ ఓటర్ల జాబితాల పరిశీలన, ధ్రువీకరణకు సంబంధించి ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభల్లో సంబంధిత ఓటర్ల జాబితాలను ప్రజాప్రతినిధులు, గ్రామ సిబ్బంది, ప్రజల సమక్షంలో చదివి వినిపించారు.

ఓటర్ల జాబితాల్లో కుల వివరాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, తప్పులు లేదా మార్పులు ఉంటే గ్రామసభల్లోనే అధికారులకు తెలియజేసే అవకాశం కల్పించారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి, సంబంధిత వివరాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం జాబితాల్లో సవరణలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. సవరించిన జాబితాలను సెప్టెంబర్ 7న తుదిప్రచురణచేయనున్నట్లు వెల్లడించారు.మండలంలోని ఓర్వకల్లు, నన్నూరు, కాల్వ, లొద్దిపల్లి, ఉప్పలపాడు, ఉయ్యాలవాడ, బ్రాహ్మణపల్లి, శకునాల, తిప్పాయిపల్లి, గుడుంబాయి తండా తదితర గ్రామాల్లో అధికారులు గ్రామసభలను నిర్వహించారు. ఓర్వకల్లు గ్రామసభకు తహసీల్దార్ హాజరుకాగా, నన్నూరు, కాల్వ గ్రామసభలకు ఎంపీడీవో హాజరయ్యారు. లొద్దిపల్లి, ఉప్పలపాడు, ఉయ్యాలవాడ గ్రామాల్లో డిప్యూటీ ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. బ్రాహ్మణపల్లి, శకునాల, తిప్పాయిపల్లి, గుడుంబాయి తండా గ్రామాల్లో మండల స్వర్ణ గ్రామ అధికారి ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. తిప్పాయిపల్లి గ్రామసభను డాక్టర్ మదన్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బొడ్డువానిపల్లిలో గ్రామ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో, మండల వ్యవసాయ అధికారి మధుమతి పాల్గొని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ ఓటర్ల జాబితాల ధ్రువీకరణపై గ్రామసభ నిర్వహించారు.

గ్రామసభలకు హాజరైన ప్రజలు తమ పేర్లు, వివరాలను జాబితాల్లో పరిశీలించుకుని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేపట్టి తుది జాబితాను ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎల్‌నినో పేరుతో రాయలసీమకు నీళ్లు నిరాకరిస్తారా?

క్యారీ ఓవర్ నీటి గోల్మాల్.. ఎందుకీ నిర్లక్ష్యం?

(39.26 టీఎంసీలకే జలాశయాన్ని ఎందుకు పరిమితం చేశారు?)

రాయలసీమ నీటి హక్కుపై ఎమ్మెల్యేల మౌనం..ఎందుకీ నిస్సహాయత?

నీళ్లు దానం కాదు...

రాయలసీమకు అది జన్మహక్కు!

శ్రీశైలం జలాశయాన్ని ఖాళీ చేసిందెవరు?

అధికార పక్ష ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలి.

రాయలసీమ ప్రజా ప్రతినిధులకు బొజ్జా దశరథరామిరెడ్డి సూటి ప్రశ్నలు



నంద్యాల సెప్టెంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్) :

ప్రకృతి ప్రతి సంవత్సరం ఓకే విధంగా స్పందించదనీ.. కృష్ణా జలాలు సమృద్ధిగా వచ్చిన సంవత్సరాలలో శ్రీశైలం జలాశయంలో క్యారీ ఓవర్ నీటిని నిల్వ చేసుకోవాలని ట్రిబ్యునల్ నిర్దేశించినా, గత సంవత్సరంలో 2259 టిఎంసి ల కృష్ణా జలాలు వచ్చినా మే 31, 2026 నాటికి జలాశయాన్ని 817.80 అడుగులకు, 39.26 టీఎంసీలకు ఎందుకు తీసుకువచ్చారో అధికార పక్ష ఎమ్మెల్యేలు రాయలసీమ ప్రజలకు సమాధానం చెప్పాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి డిమాండ్ చేశారు.

గురువారం నంద్యాల సమితి ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..గత 12 ఏళ్లుగా శ్రీశైలం జలాశయ విధివిధానాలను అమలు చేయాలని రాయలసీమ ప్రజలు డిమాండ్ చేస్తున్నారని, అవి అమలై ఉంటే మే 31 నాటికి సుమారు 872 అడుగుల వద్ద 150 టీఎంసీల నీరు నిల్వ ఉండేదని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి అధికార పక్ష ఎమ్మెల్యేలకు ఐదు సూటి ప్రశ్నలను సంధించారు.

1. క్యారీ ఓవర్ నీరు ఎందుకు నిల్వ చేయలేదు?

ఎల్‌నినో లాంటి తక్కువ కృష్ణా ప్రవాహాల పరిస్థితులు ముందే తెలిసినప్పటికీ, కృష్ణా జలాలు సమృద్ధిగా వచ్చిన సంవత్సరాల్లో శ్రీశైలం జలాశయంలో క్యారీ ఓవర్ నీటిని నిల్వ చేయకుండా 39.26 టీఎంసీలకు ఎందుకు తీసుకువచ్చారు?

2. శ్రీశైలం నీటిని విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఎందుకు తరలించారు?

శ్రీశైలం ఎడమగట్టు ద్వారా 56.83 టీఎంసీలు, కుడిగట్టు ద్వారా 12.23 టీఎంసీలు – మొత్తం 67.96 టీఎంసీలు విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జున సాగర్ కు తరలిస్తూ, జలాశయం ఖాళీ చేస్తుంటే ఎందుకు ప్రభుత్వ చర్యలను పశ్నించలేదు?

3. రాయలసీమ ప్రాజెక్టులకు నీరు ఎందుకు ఇవ్వలేదు?

శ్రీశైలానికి కర్ణాటక, మహారాష్ట్రల వర్షాల ద్వారా సుమారు 211 టీఎంసీల నీరు చేరినా, ఖజ కెనాల్, గా=దీజ, తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా ఆయకట్టు చెరువులు, కుంటలకు నీరు అందించడంలో ఎందుకు జాప్యం చేశారు?

4. కృష్ణా డెల్టా కోసం శ్రీశైలం నీటి తరలింపును ఎందుకు అడ్డుకోలేదు?

పట్టిసీమ, పులిచింతల అందుబాటులో ఉన్నప్పటికీ కృష్ణా డెల్టా లో వరి పంట కోసం శ్రీశైలం జలాశయం నుంచి 15 టీఎంసీల నీటిని తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇండెంట్ పెట్టడాన్ని ఎందుకు అడ్డుకోలేదు? తాగునీటి అవసరాలు ఉన్నాయని చెబుతూ రాయలసీమ నీటిపై మాత్రం ఎందుకు ఆంక్షలు?

5. రాయలసీమకు నీటి హక్కుపై ఎమ్మెల్యేలు ఎందుకు మౌనం వహిస్తున్నారు?

ఎడమగట్టు విద్యుత్ ఉత్పత్తి ద్వారా సాగర్‌కు చేరే నీటిని ఆంధ్రప్రదేశ్ కూడా వినియోగిస్తుందని జలవనరుల శాఖ మంత్రి ప్రకటించిన నేపథ్యంలో, శ్రీశైలం జలాశయం అడుగంటితే రాయలసీమకు సాగునీరు, తాగునీరు అందడం కష్టమవుతుందని ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి చేయలేదు?


రాయలసీమకు నీరు దానం కాదు.. హక్కు

ఒకవైపు రాయలసీమకు ఆరుతడి పంటలకు నీరు అందిస్తామని ప్రచారం చేస్తూ, మరోవైపు తాగునీటికి కూడా ఇబ్బందులు కలిగే పరిస్థితి ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టం చేయాలీ అని బొజ్జా డిమాండ్ చేసారు ఎల్‌నినోను సాకుగా చూపకుండా శ్రీశైలం జలాశయ విధివిధానాలను అమలు చేస్తూ, త్రాగునీరు, సాగునీటికి ప్రాధాన్యతను ఇచ్చి రాయలసీమ ప్రాజెక్టుల ఆయకట్టుకు, చెరువులు, కుంటలకు తక్షణమే అందించాలని బొజ్జా కోరారు.

అధికార పక్ష ఎమ్మెల్యేలు ఈ ఐదు ప్రశ్నలకు సమాధానం చెప్పడంతో పాటు, రాయలసీమ సాగునీటి సమస్యలను ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని బొజ్జా దశరథ రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

నంద్యాలలో సెప్టెంబర్ ఆరో తేదీ ఉచిత కృత్రిమ కాలు అందజేత కార్యక్రమం

నంద్యాల సెప్టెంబర్ 3(రిపబ్లిక్ న్యూస్) :



నంద్యాల ఆయుష్ యోగ కేంద్రంలో ఈ నెల ఆరవ తేదీ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో నంద్యాలలో ప్రత్యేకంగా 50వేల రూపాయలు విలువ చేసే ఉచిత కృత్రిమ కాలు అందజేత కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆనంద్ గురూజీ తెలిపారు.ప్రమాదాలు, అనారోగ్య సమస్యలు లేదా ఇతర కారణాలతో కాళ్లు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న వారికి ఈ కార్యక్రమం ద్వారా ఉచితంగా కృత్రిమ కాళ్లు అందజేయనున్నారు. షేర్ సొసైటీ సహకారం మరియు పబ్బు బాలచంద్రుడు కుమారుడు డాక్టర్ పబ్బు చిరంజీవి చేయూతతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా రే0,000 రూపాయల విలువైన కృత్రిమ కాలు ఉచితంగా అందజేయబడుతుందని తెలిపారు. అలాగే, 30 మందికి పరిమితంగా ఈ సేవ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

కార్యక్రమ వివరాలు :తేదీ: 06-09-2026, ఆదివారం సమయం: ఉదయం 9.00 గంటల నుంచి కార్యక్రమ స్థలం: ఆయుష్ యోగా కేంద్రం, మున్సిపల్ పార్క్ లోపల టౌన్ హాల్ ప్రక్కన,నంద్యాల జిల్లా 518501.అర్హత ఉన్న వారు ముందుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. చిన్నారులు, కుటుంబ సభ్యులు మరియు నడవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు : కండే ఆనంద్ గురూజీ: 9989983673కె.ఎస్.ఆర్. ఆంజనేయులు సేవ గౌరవం చలనం కొత్త జీవితం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు

ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేస్తాం

పెండింగ్ దరఖాస్తులు, ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)

జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలపరిమితిలో పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సర్ సవరించిన షెడ్యూల్, విచారణలు పూర్తయి తుది నిర్ణయం కోసం పెండింగ్‌లో ఉన్న అంశాలు, ఫారం-6, 7, 8ల స్వీకరణ-పరిష్కారం, బి ఎల్ ఓ స్టేటస్‌కు సంబంధించిన కాల్‌బుక్, ఎన్ జి ఎస్ పి ఫిర్యాదుల పరిష్కార స్థితిగతులపై సమీక్షించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాము నాయక్, ఎన్నికల విభాగపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) సవరించిన షెడ్యూల్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఇప్పటికే వివరించడంతో పాటు, ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రెస్‌నోట్ ద్వారా విస్తృత ప్రచారం కల్పించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. సర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల జారీ కార్యక్రమం 85 శాతం పూర్తయిందని, మిగిలిన 15 శాతం ప్రక్రియను ఈ వారంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఫారం-6, 7, 8లకు సంబంధించి సుమారు 14,000 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించిన ఫారం-6 దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, ఎటువంటి జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ సీఈఓకు వివరించారు. అదేవిధంగా బి ఎల్ ఓ స్టేటస్‌కు సంబంధించిన కాల్‌బుక్‌లో 12 అంశాలు, ఎన్ జి ఎస్ పిలో 2 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

నంద్యాలలో ఇంటర్ జోనల్ బాక్సింగ్ పోటీలు ప్రారంభం

. ప్రారంభించిన డాక్టర్ మధుసూదనరావు

- బాక్సింగ్ శిక్షణ శిబిరాలు,రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు నంద్యాలలో నిర్వహిస్తాం

: నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ



నంద్యాలలో ఇంటర్ జోనల్ బాక్సింగ్ పోటీలు ప్రారంభిస్తున్న డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ, బాక్సింగ్ కార్యదర్శి ఫయాజ్ తదితరులు.

నంద్యాల సెప్టెంబర్ 3(రిపబ్లిక్ న్యూస్) :

నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మధుమణి ఆసుపత్రి ఆడిటోరియంలో ఇంటర్ జోనల్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి ఫయాజ్ నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి అమరావతి క్రీడా పోటీలలో బాక్సింగ్ లో జిల్లా క్రీడాకారులు ఒక బంగారు పతకం, నాలుగు రజత పతకాలు సాధించి , విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల తర్వాత తృతీయ స్థానంలో నిలవడం నంద్యాలకు గర్వకారణం అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో క్రీడలకు విశేష ప్రోత్సాహం అందిస్తున్నందుకు క్రీడా సంఘాల తరఫున డాక్టర్ రవి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు. నంద్యాలలో బాక్సింగ్ శిక్షణ శిబిరాలు, రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తామని ప్రకటించారుడాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ బాక్సింగ్ క్రీడాకారులు మహమ్మద్ అలీ, మేరీ కోమ్ లాంటి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని నిరంతర సాధన ద్వారా ఉన్నత స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తమ ఆడిటోరియం క్రీడలకు కూడా వినియోగిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

నంద్యాల జిల్లా బాక్సింగ్ కార్యదర్శి ఫయాజ్ మాట్లాడుతూ ఈ పోటీలలో కర్నూలు,నంద్యాల, అన్నమయ్య మూడు జిల్లాల నుండి 150 మంది పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని, బాలురకు, బాలికలకు వేరువేరుగా వివిధ వెయిట్ కేటగిరీలలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఫయాజ్ తో పాటు, నంద్యాల పట్టణ కార్యదర్శి నూర్ భాషా, కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చంద్రశేఖర్, అహోబిలం జడ్పీ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్ర, అన్నమయ్య జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఆనంద్ , బాక్సింగ్ కోచ్ లు, రెఫరీలు ఉపేంద్ర, గణేష్, చంద్ర, జస్వంత్, పోటీలలో పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌లో సభ్యత్వం తీసుకునేందుకు రెవెన్యూ సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు రావాలి

యువతలో రక్తదానంపై విస్తృత అవగాహన కల్పించాలి

ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసేలా ప్రజలను ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా అందిస్తున్న సేవలను మరింత విస్తృతం చేసి, ప్రజలకు అవసరమైన సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా రక్తదాన కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. నంద్యాల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీలో సభ్యత్వం తీసుకునేందుకు రెవెన్యూ శాఖ సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆమె ఆకాంక్షించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు విశిష్ట సేవలు అందించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన రెడ్‌క్రాస్ బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని అందుకున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిని గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్ తో పాటు వివిధ సెక్షన్లకు చెందిన రెవెన్యూ సిబ్బంది కలిసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న మానవతా సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది నంద్యాల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీలో లైఫ్‌టైమ్ మెంబర్‌షిప్ తీసుకుని సంస్థ సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని... యువత, మహిళల్లో రక్తదానంపై విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రక్త నిల్వలు నిరంతరం అందుబాటులో ఉండేలా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసే విధంగా ప్రజలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ శాఖ సిబ్బంది కూడా స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాల్లో పాల్గొనడంతో పాటు, తమ పరిధిలో ప్రజలను రక్తదానానికి ప్రోత్సహించాలని సూచించారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరాలను రెవెన్యూ శాఖ సిబ్బంది భాగస్వామ్యంతో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలను సమన్వయం చేసుకుని రక్తదాన శిబిరాలను విస్తృతంగా నిర్వహించడం ద్వారా అత్యవసర సమయాల్లో రక్తం కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడవచ్చన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాల్లో ఉద్యోగులు, యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లకు చెక్

నిబంధనలు ఉల్లంఘించిన వీఆర్ఓ సస్పెన్షన్ : జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్



నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)

ప్రభుత్వ భూములు, గ్రామకంఠం, పోరంబోకు భూముల విషయంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ హెచ్చరించారు. ప్యాపిలి మండలం మాధవరం గ్రామంలో గతంలో వీఆర్ఓగా పనిచేసిన మల్లారెడ్డి, సర్వే నంబర్ 507లోని గ్రామకంఠం (ప్రభుత్వ పోరంబోకు) భూమిని సరైన ఆధారాలు, సహాయక పత్రాలు లేకుండా ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేసినట్లు అందిన ఫిర్యాదుపై జాయింట్ కలెక్టర్ విచారణ చేపట్టారు. విచారణలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ కావడంతో ప్రస్తుతం డోన్-1 క్లస్టర్ వీఆర్ఓగా పనిచేస్తున్న మల్లారెడ్డిని బుధవారం సస్పెండ్ చేసినట్లు జాయింట్ కలెక్టర్ నేడోక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించినా, అక్రమాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

ఎంఎల్ఎస్ పాయింట్‌లో జేసీ ఆకస్మిక తనిఖీ

స్టాక్, రికార్డుల నిర్వహణపై జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఆదేశాలు



నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)

ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన నిల్వల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎస్ పాయింట్‌లోని స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి, రికార్డుల్లో నమోదైన నిల్వలను భౌతికంగా ఉన్న స్టాక్‌తో సరిచూశారు. స్టాక్ వివరాలు, రికార్డుల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. స్టాక్ రిజిస్టర్లు, ఇతర రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, నిల్వల వివరాల్లో ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జేసీ ఆదేశించారు. డీఎంసీఎస్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఈ తనిఖీలో జేసీ వెంట పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com